
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 28, జనవరి 2026 16 పేజీలు



నడిగూడెం,(సూర్యాపేట) : , ప్రభాతవార్త : ఉమ్మడి జిల్లాలో మున్సిపల్ రాజకీయాలకు కొత్త మలుపు తిరిగింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడంతో స్థానిక పాలనకు సంబంధించిన కీలక ఘట్టం ప్రారంభమైంది. ఈ షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 11న పోలింగ్, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు, అనంతరం ఫిబ్రవరి 16న చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికలు నిర్వహించనున్నారు.ఈ నెల నేటి నుంచి 30వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 3 వరకు నామినేషన్ల ఉపసంహరణ జరగనుంది. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది.

# మోగిన ఎన్నికల.. నగారా




**ఫిబ్రవరి 11న ఎన్నికలు**

### ఎన్నికల బరిలో 18 మున్సిపాలిటీలు...

ఉమ్మడి జిల్లాలోని 18 మున్సిపాలిటీలకు ఒకేసారి ఎన్నికలు జరగడం రాజకీయంగా ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. పట్టణ ప్రాంతాల్లో ప్రజాభిప్రాయాన్ని కొలిచే సూచికగా ఈ ఎన్నికలను రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ఇది సెమీ ఫైనల్‌గా మారుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లా 6 మున్సిపాలిటీల పరిధిలో 104 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. జిల్లాలో 1,32,802 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 64, 926 మంది పురుషులు, 67,767 మంది

నేటి నుంచి ఈనెల 30 వరకు
నామినేషన్ల స్వీకరణ
నామినేషన్లు ఉప సంహరణ గడువు
ఫిబ్రవరి 3 వరకు
ఉదయం ఏడు గంటల నుండి
సాయంత్రం ఐదు గంటల వరకు
పోలింగ్
ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు
ఫిబ్రవరి 16న చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక

2లో..





## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా, శాంతియుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని తెలిపారు.మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో 116 మున్సిపాలిటీలు,

2లో..




2లో..

## రూ.30 లక్షల వ్యయంతో హెల్త్ ఎటిఎం - ప్రైమ్ టేర్ మిషన్, ఈసీజీ మిషన్ ప్రారంభించిన మంత్రి

**నల్గొండ టౌన్ జనవరి 27, ప్రభాతవార్త:** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను సులభంగా, వేగంగా అందించాలనే లక్ష్యంతో రూ.30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన హెల్త్ ఎటిఎం - ప్రైమ్ టేర్ మిషన్, ఈసీజీ మిషన్‌ను రాష్ట రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం జిల్లా ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రిలో క్రిటికల్ కేర్ విభాగంలో అత్యాధునిక యంత్రాలను ప్రారంభించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. గ్రామ స్థాయి నుంచే ఆధునిక నిర్ధారణ సౌకర్యాలు అందుబాటులోకి రావడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు ఖరీదైన ఆసుపత్రులకు వెళ్లకుండానే ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేయించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.ఈ హెల్త్ ఎటిఎంలో ఈసీజీ, బీపీ, బ్లడ్ షుగర్, పల్స్,

## మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా

**(మొదటి పేజీ తరువాయి..)**

స్త్రీలు, 18 మంది ఇతరులు ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 35 వార్డు స్థానాలకు ,ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డు స్థానాలకు, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డు స్థానాలకు ,మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డు స్థానాలకు, పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 13 వార్డు స్థానాలకు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

**టికెట్ల కోసం ఆశావాహుల క్యూ...**

నామినేషన్ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కావడంతో ప్రధాన పార్టీల్లో ఆశావాహుల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది.ఒకే వార్డులో ఒకే పార్టీ నుంచి ఇద్దరు,ముగ్గురు ఆశావాహులు ఉండటంతో అంతర్గత విభేదాలు కనిపిస్తున్నాయి. పార్టీ టికెట్ దక్కని వారు స్వతంత్రులుగా బరిలో దిగే అవకాశమూ లేకపోలేదు. గతంలో ఓడిపోయిన నేతలు ఈసారి గెలుపే లక్ష్యంగా మళ్లీ రంగంలోకి దిగుతున్నారు.ఈ పరిణామాలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**ఓటర్లను ప్రభావితం చేసే కీలక అంశాలు...**

ఈ ఎన్నికల్లో ఓటర్ల తీర్పును నిర్ణయించే అంశాలుగాతాగునీటి సరఫరా లోపాలు,డ్రైనేజీ వ్యవస్థ దుస్థితి,రోడ్ల అభివృద్ధి పనుల ఆలస్యంపారిశుద్ధం, చెత్త సేకరణ సమస్యలు,ఆస్తి పన్నుల పెంపుపై అసంతృప్తి,పట్టణాల్లో నిరుద్యోగ సమవ్యంటివి ప్రధానంగా చర్చకు రానున్నాయి.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పట్టణాల్లో ఎంతవరకు ఫలితాలు ఇచ్చిందన్నదీ ఓటర్ల పరిశీలనలో ఉందని తెలుస్తోంది.

**అమల్లోకి ఎన్నికల కోడ్...**

ఎన్నికల షెడ్యూల్ విడుదలతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది.అక్రమ మద్యం,నగదు పంపిణీ,బహిరంగ సభల్లో ప్రలోభాలువంటి వాటిపై నియంత్రణకు ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పెంచనున్నారు. సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు.

**ఫిబ్రవరి 16న అసలు రాజకీయ యుద్ధం..**

పోలింగ్ ముగిశాక జరిగే చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికలు రాజకీయంగా మరింత ఉత్కంఠను రేపనున్నాయి.ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోతే పొత్తుల రాజకీయాలు తెరపైకి వచ్చే అవకాశం ఉంది.స్వతంత్ర కౌన్సిలర్ల పాత్ర కీలకంగా మారనుంది.అధికార పగ్గాలు ఎవరి చేతికి చేరనున్నాయన్నది చివరి నిమిషం వరకూ ఉత్కంఠగా మారనుంది.ప్రజాస్వామ్యానికి మున్సిపల్ ఎన్నికలే పునాది.మున్సిపల్ ఎన్నికలు స్థానిక స్వపరిపాలనకు పునాదిగా నిలుస్తాయి. పట్టణాల అభివృద్ధి, ప్రజల దైనందిన సమస్యల పరిష్కారానికి సరైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఇదే. ఈ ఎన్నికల్లో ఓటర్లు ఇచ్చే తీర్పు పట్టణ రాజకీయాల భవిష్యత్ దిశను నిర్ణయించనుంది.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

7 కార్పొరేషన్లకు జరగనున్న ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన క్షణం నుంచే ఆదర్శ ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమలులోకి వస్తుందన్నారు. ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పోలింగ్ బూతుల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ ప్రక్రియల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో వెబ్‌కాస్టింగ్ నిర్వహణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన విధంగా మున్సిపల్ ఎన్నికల్ని కూడా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సమర్థ వంతంగా అమలు చేయాలని, విధుల్లో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో తగినంత సిబ్బందిని నియమిస్తామని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఎస్పీ అక్షాంశ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా ఎన్నికలను నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



## రూ.30 లక్షల వ్యయంతో హెల్త్ ఎటిఎం - ప్రైమ్ టేర్ మిషన్, ఈసీజీ మిషన్ ప్రారంభించిన మంత్రి

**(మొదటి పేజీ తరువాయి..)**

బాడీ టెంపరేచర్, ఆక్సిజన్ సాచ్యురేషన్ వంటి పరీక్షలు తక్కువ సమయంలో నిర్వహించవచ్చని తెలిపారు. పరీక్షల ఫలితాలు డిజిటల్ రూపంలో వెంటనే లభించడం వల్ల వైద్యులు సరైన చికిత్స సూచించేందుకు సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు.గ్లాకోమియా కంటి పరీక్ష ఈ కంటి పరీక్షలు చేస్తారు. కంటి విభాగంలో వచ్చే సమస్యలను రెట్టిన దెబ్బతిందా లేదా తెలుసుకోవడానికి ఉపయోగిస్తారుప్రైమ్ టేర్ మిషన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సదుపాయాలు ప్రివెంటివ్ హెల్త్ కేర్ను బలోపేతం చేస్తాయని, హృదయ సంబంధిత వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడంలో ఈసీజీ మిషన్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి వివరించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇటువంటి హెల్త్ ఎటిఎంలను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక సంస్థల ఇంచార్జ్ కలెక్టర్ వై అశోక్ రెడ్డి, సూపరిండెంట్ నేత నరసింహారావు ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, స్థానిక అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవికి ముందస్తు విద్యుత్ యుద్ధం

**కోతలకు చెక్ పెట్టే దిశగా ట్రాన్స్‌కో కార్యాచరణ..**

**యాదాద్రిలో మౌలిక వసతుల బలోపేతానికి రూ.20 కోట్ల పనులు**

**ప్రత్యామ్నాయ ఏర్పాటల్లో నిమగ్నమైన ట్రాన్స్ కో శాఖ**

**వ్యవసాయ రంగానికి 14 గంటల విద్యుత్ సరఫరా**

**విద్యుత్ సమస్యను అధిగమించేందుకు 20 కోట్లతో అభివృద్ధి పనులు**

**అవసరమైన చోటు యుద్ధ ప్రాతిపదిక మీద ట్రాన్స్ ఫార్మర్ల బిగింపు**

**యాదాద్రి జిల్లాలో నూతనంగా నిర్మాణం అవుతున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లు**

**మెరుగైన సేవలు అందించేలా స్థానిక ఎమ్మెల్యేలు ప్రత్యేక దృష్టి**

**గ్రామాల్లో కొనసాగుతున్న ప్రజాభాట తీరుతున్న విద్యుత్ సమస్యలు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

వేసవి సీజన్ సమీపిస్తున్న వేళ విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగే అవకాశాలను ముందుగానే అంచనా వేసిన ట్రాన్స్‌కో శాఖ, యాదాద్రి భువనగిరి జిల్లాలో సమర్థవంతమైన ప్రణాళికతో ముందుకు సాగుతోంది. గతంలో ఎదురైన వోల్టేజ్ సమస్యలు, తరచూ విద్యుత్ కోతలు పునరావృతం కాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించింది.జిల్లా వ్యాప్తంగా పెరుగుతున్న గృహ, వాణిజ్య, వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ట్రాన్స్‌కో అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్షలు నిర్వహిస్తున్నారు.

వ్యవసాయానికి 14 గంటల నిరంతర సరఫరా...వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఇస్తూ రోజుకు 14 గంటల విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక ఫీడర్లను గుర్తించి పర్యవేక్షణ పెంచారు. బోర్లు, మోటార్ల ద్వారా సాగునీటి అవసరాలు పెరిగే వేసవి కాలంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా లోడ్ మేనేజ్‌మెంట్ చర్యలు చేపట్టారు.

రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు...జిల్లాలో విద్యుత్ సమస్యలను శాశ్వతంగా అధిగమించేందుకు సుమారు రూ.20 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. వీటిలోఅధిక లోడ్ ఉన్న ప్రాంతాల గుర్తింపు, పాత, సామర్థ్యం తక్కువ ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, కొత్త ఫీడర్లు, అదనపు లైన్ల ఏర్పాటు దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల పునరుద్ధరవంటి పనులు కీలకంగా ఉన్నాయి.యుద్ధ ప్రాతిపదికన ట్రాన్స్‌ఫార్మర్ల బిగింపు...గ్రామీణ ప్రాంతాల్లో తరచూ ఫ్యూజ్‌లు కాలిపోవడం, వోల్టేజ్ హెచ్చుతగ్గులు ఎదురవుతున్న చోట యుద్ధ ప్రాతిపదికన కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు బిగిస్తున్నారు. దీంతో సరఫరా స్థిరత్వం పెరుగుతుందని అధికారులు తెలిపారు.

ముమ్మరంగా కొనసాగుతున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణాలు..యాదాద్రి జిల్లాలో నూతనంగా నిర్మాణంలో ఉన్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లు పూర్తయితే జిల్లాకు విద్యుత్ సరఫరాలో కీలక మార్పు రానుంది. ప్రస్తుతం నిర్మాణ పనులు వివిధ దశల్లో కొనసాగుతుండగా, ఇవి ప్రారంభమైతే దూర ప్రాంత గ్రామాలకు కూడా నాణ్యమైన విద్యుత్ అందనుంది. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో రాజపేట మండలంలోని దూది వెంకటాపురం, బొమ్మల రామరం మండలం నాగినేని పల్లి, యాదగిరిగుట్ట మండలంలో సైదాపురం ,మోటకొండూరు మండలంలోని మాటూరు ,గుండాల మండలంలోని సీతారాంపురం, ఆత్మకూరు మండలంలోని కొరటికల్, అడ్డ గూడూరు మండలంలోని కోటమర్తి గ్రామాల్లో నూతనంగా 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ల ను స్థానిక ఎమ్మెల్యేలు మంజూరు చేయించారు.

ప్రధానంగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాబోయే వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎటువంటి విద్యుత్ అంతరాయం తలెత్తకుండా జిల్లా మంత్రుల సహకారంతో 6 విద్యుత్ సబ్ స్టేషన్లను మంజూరు చేయించుకున్నారు. ఇందులో ఐదు విద్యుత్ సబ్ స్టేషన్ లను ఇప్పటికే శంకుస్థాపన చేశారు. ఇదిలా ఉంటే 5 ఎంవిఏ ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యం నుంచి 8 ఎం వి ఎ 11 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, 3.15 ఎంవిఏ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యం నుంచి 5 ఎంవి ఏ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ల సామర్థ్యానికి అధికారులు పెంచే పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో ఆలేరు నియోజకవర్గంలో సమస్యను శాశ్వతంగా నివారించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

జిల్లా ట్రాన్స్ కో ఎస్.ఈ కందాలసురేష్ ఆదేశాలతో భువనగిరి డిఈ ఎస్ .వెంకటేశ్వర్లు నిరంతరం మండలాల పరిధిలోని ఏఈలను సమన్వయం చేసుకుంటూ ఒకవైపు విద్యుత్ సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తూ మరోవైపు శాశ్వత సమస్య పరిష్కారం కోసం మంజూరైన నూతన సబ్ స్టేషన్ ల నిర్మాణ పనులను శరవేగంతో పూర్తి చేసే పనుల్లో నిమగ్నమయ్యారు.

ఎమ్మెల్యేల ప్రత్యేక పర్యవేక్షప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో స్థానిక ఎమ్మెల్యేలు ప్రత్యేక దృష్టి సారించారు.

ట్రాన్స్‌కో అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, సమస్యలు ఉన్న ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రజాభాటలో సమస్యల వెల్లడి..గ్రామాల్లో కొనసాగు తున్న ప్రజాభాట కార్యక్రమాల్లో విద్యుత్ సమస్యలు ప్రధాన అంశంగా నిలుస్తున్నాయి. ప్రజలు నేరుగా ఫిర్యాదులు చేయడంతో అధికారులు వెంటనే స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు.

క్రమంగా తీరుతున్న సమస్యలుఈ సమగ్ర చర్యల ఫలితంగా జిల్లాలో అనేక గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తగ్గుముఖం పట్టాయి. వేసవి తీవ్రత పెరిగినా సరే అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ట్రాన్స్‌కో శాఖ పనిచేస్తోందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# తూనికలు కొలతతల శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**23 షాపులపై కేసులు నమోదు**

**రూలక్షా 29 వేలు అపరాధ రుసుం విధింపు**



**హుజూర్‌నగర్ క్రైమ్,జనవరి 27,ప్రభాతవార్త:** హుజూర్‌నగర్ పట్టణంలో తూనికలు కొలతలశాఖ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నల్లగొండ,సూర్యాపేట(ఎఫ్‌ఏసి)జిల్లాల అధికారి వల్లపు శ్రీనివాసులు పట్టణంలోని పలు ఎలక్ట్రికల్,ఆటోమొబైల్,కిరాణాషాపులలో తనిఖీలు చేపట్టారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణలో భాగంగా వివిధ కంపెనీల ఎలక్ట్రికల్,ఆటోమొబైల్ వస్తువుల పై తయారీతేదీ తో పాటు ఎంఆర్‌పి ముద్రించి లేని పలు ఉపకరణాలను సీజ్‌చేసి కేసునమోదు చేసినట్లు చెప్పారు. పట్టణంలో 23 షాపులలో తనిఖీలు నిర్వహించి రూ లక్షా 29వేలు అపరాధరుసుం విదించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా



తూనికలు కొలతలశాఖ అధికారి మాట్లాడుతూ ప్రతీవ్యాపారి తప్పనిసరిగా నిబందనలు పాటించాలన్నారు. వియోగ దారుడికి విక్రయించే వస్తువుల ప్యాకేజీలపై తయారీదారుని చిరునామా,వస్తువు పేరు, బరువు, లెంత్, పరిమాణం, వస్తువు తయారీతేదీ, ఎంఆర్‌పి,కస్టమర్‌కేర్ నెంబరు, చిరునామా వివరాలు స్టిక్కర్‌ల పై కాకుండా బాక్స్‌లపై ముద్రించి ఉండాలన్నారు. వస్తువులను ఎంఆర్‌పి కంటే అధిక ధరల కు విక్రయించరాదని హెచ్చరించారు.కాలపరిమితి అయిన తూకపు యంత్రాలకు తిరిగి అనుమతి తీసుకుని కాటా రాళ్లకు ముద్రలు వేయించుకోవాలన్నారు. వస్తువులు కొనుగోలు చేసిన వినియోగదారునికి తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని చెప్పారు.జిల్లా పరిధిలో రూల్స్‌పాటించని దుకాణాలపై తరచూ విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు.ఈ తనిఖీలల్లో టెక్నికల్ అసిస్టెంట్ జె.రాములమ్మ,సిబ్బంది పాల్గొన్నారు.

## కంచనపల్లి గ్రామంలో ఘనంగా ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం

**నల్గొండ రూరల్ జనవరి 27, ప్రభాతవార్త:**

నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల నల్గొండఎన్‌ఎస్ ఎస్ యూనిట్ ।జు ఆధ్వర్యంలో కంచనపల్లి గ్రామంలో వారం రోజుల పాటు నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం ఘనంగా ముగిసింది."యువత సామాజిక సేవ" అనే అంశంతో జరిగిన ఈ శిబిరంలో స్వచ్ఛ భారత్, బాల్య వివాహ నిర్మూలన ప్రచారం, సేంద్రియ వ్యవసాయం, ఓటు హక్కు అవగాహనా, సామజిక ఆర్థిక సర్వే, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనార్థాలపై ర్యాలీ, శ్రమదానం వంటి పలు సేవా కార్యక్రమాలను వాలంటీర్లు నిర్వహించారు. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిధిగా ప్రసాద్ ఎక్సయిజ్ ఇన్స్పెక్టర్, మరియు విజయ్ కుమార్ ఎస్సై, నాగార్జున ప్రభుత్వం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డ్రా. వెంకట రమణ రెడ్డి, గ్రామ సర్పంచ్ ముప్పిడి మహేశ్వరీ, పాఠశాల హెచ్‌ఎం సత్తిరెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ మంద సావిత్రి, టీచర్స్, గ్రామ ఉప సర్పంచ్ కృష్ణయ్య, వార్డ్ మెంబెర్స్, గ్రామ ప్రజలు, వాలంటీర్స్, స్టూడెంట్స్ పాల్గొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ రమణ రెడ్డి మాట్లాడుతూ.. "వాలంటీర్లు సమాజ సేవ పట్ల చూపిస్తున్న అంకితభావం అభినందనీయం అన్నారు. ఇటువంటి



శిబిరాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి" అని అన్నారు.ముఖ్య అతిధి బి. ప్రసాద్ ఎక్సయజ్ ఇన్స్పెక్టర్ యువత డ్రగ్స్ కి బానిస కావొద్దని ఆరోగ్యం పాడు చేసుకోవద్దని, మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధిలో ఎన్‌ఎస్‌ఎస్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. శిబిరంలో చురుకుగా పాల్గొన్న వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందించారు. అనంతరం డ్రగ్స్ కి వ్యతిరేకంగా గ్రామ విధులా గుండా స్లోగన్స్ (డ్రగ్స్ వద్దుఆరోగ్యం ముద్దు)చేస్తూ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీ లో ప్రసాద్ ఎక్సయిజ్ ఇన్స్పెక్టర్, విజయ్ కుమార్ ఎస్సై పాల్గొని ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల సేవలను అభినందించారు. అధ్యాపకులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ మార్గంలో నడిచినప్పుడే నిజమైన గణతంత్రం



**నార్కట్ పల్లి ప్రభాతవార్త జనవరి 27** అంబేద్కర్ చూపిన సామాజిక న్యాయం సమానత్వం అని మార్గంలో నడిచినప్పుడే నిజమైన గణ తంత్రం సాధ్యమవుతుందని నాయ కులు పేర్కొన్నారు. నార్కట్‌పల్లి మండలం ఎనుగులదొరి గ్రామ ఎస్ సి కాలనీలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, బహుజనుల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. డా. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు దేశంలోని పేదలు, దళితులు, బడుగు బలహీన వర్గాలకు హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం లభించాయని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని బలహీనపరచే ప్రయత్నాలను ప్రజాస్వామ్య వాదులు ఎప్పటికీ తిప్పికొట్టాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. అంబేద్కర్ చూపిన సామాజిక న్యాయం, సమానత్వం , సౌభ్రాతృత్వం అనే మార్గంలో నడిచినప్పుడే నిజమైన గణతంత్రం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై భీమ్ - జై భారత రాజ్యాంగం అనే నినాదాలతో వాతావరణాన్ని మారుమోగించారు.


## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

**చిట్యాల, జనవరి 27, ప్రభాతవార్త**

రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ నోటిఫికేషన్ ప్రకారము నేటి నుండి 30 వ తేదీ వరకు, నామినేషన్ల స్వీకరణ చేపట్టినట్టు మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలోని 1,2,3 వార్డులకు పౌరసేవ కేంద్రం రూము నందు, 4,5,6 వార్డు లకు మెప్మా రూము నందు, 7,8,9, వార్డులకు మున్సిపల్ జనరల్ హాల్ నందు, 10,11,12 వార్డులకు ఎలక్ట్రికల్ సామాన్లు బద్రపరచు గది నందు రిటర్నింగ్ అధికారులు స్వీకరిస్తారని కమీషనర్ తెలిపారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు

**చిట్యాల, జనవరి 27, ప్రభాతవార్త**



కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ని చిట్యాల మండల బిజెపి నాయ కులు మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రిని కలిసిన వారిలో బిజెపి రాష్ట్ర నాయకుడు రుద్రవరం లింగస్వామి, పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, కన్నెబోయిన మహాలింగం, శ్రీధర్, మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## లారీ ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

**హుజూర్‌నగర్ క్రైమ్, జనవరి 27, ప్రభాతవార్త:**



లారీ ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు అయిన ఘటన హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరాచౌక్ వద్ద మంగళ వారం చోటు చేసుకుంది. భాదితుడి బంధువులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పిహల్ వినోద్ (38) పట్టణంలోని సిమెంట్ దుకాణా లలో హమాలీ గా పని చేస్తున్నాడు. ఈ క్రమములో టీ త్రాగేందుకు నడుచుకుంటూ వెళుతుండగా కోదాడ రోడ్డు లోని ఆటోస్టాండ్ వద్ద మిర్యాలగూడరోడ్డు నుంచి వేగంగా వచ్చిన లారీ ప్రమాదవశాత్తూ ఢీ కొట్టి కుడికాలు మీదుగా వెళ్లింది.ఈ ఘటనలో పిహల్ వినోద్ కాలు ఛిద్రమైంది.వెంటనే స్థానికులు, తోటి కార్మికులు ఆటోలో ఏరియాఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాధమికచికిత్స అనంతరం మెరుగైనవైద్యం కోసం సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. బాధితుని తమ్ముడు సురేష్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

## ఘనంగా జాతీయ ఎలక్ట్రీషన్ డే

**చిట్యాల, జనవరి 27, ప్రభాతవార్త**



థామస్ ఆల్వా ఎడిసన్ బల్బు కనిపెట్టిన రోజును జాతీయ ఎలక్ట్రీషన్ డే గా మంగళవారం నిర్వహించుకున్నారు. స్థానిక ప్రైవేట్ ఎలక్ట్రీషన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారుడు కంభంపాటి నరసింహ ఎలక్ట్రీషన్ జెండాను ఎగురవేసి, జాతీయ రహదారిపై మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సంగం గౌరవ అధ్యక్షుడు బెల్లి యాదయ్య, అధ్యక్షుడు ఎస్కే గౌస్ పాషా, ప్రధాన కార్యదర్శి కడారి వెంకన్న, రాష్ట్ర నాయకుడు అరూరు సత్తయ్య, సహాయ కార్యదర్శి రాధారపు సైదులు, కోశాధికారి మహమ్మద్ అలీ, సభ్యులు ఉయ్యాల యాదగిరి, ఇపర్తి ఏడుకొండలు, ఎస్కే బాషా, దర్శ తుకారం, ఉప్పునూతల గోపాల్, దేశపాక యాదగిరి, ముక్కామల రమణ, దామనూరి కృష్ణ, శేఖర్, మల్లేష్, రమేష్, అప్పు తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

**కట్టంగూర్, జనవరి 27, ప్రభాతవార్త,**



మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో మంగళవారం రోగులకు గర్భిణీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ శ్వేత మాట్లాడుతూ రోగుల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ఎంతో కీలకమని తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు చిక్కు శేఖర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములు, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, సభ్యులు కడారి మల్లికార్జున్, బొడ్డుపల్లి వెంకన్న, గోషిక ఉమాపతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఉన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**నడిగూడెం, జనవరి 27, ప్రభాతవార్త :**

ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. 29 కార్మిక చట్టా లను నాలుగు కోడ్లుగా కుదించి యూనియన్ పెట్టుకునే హక్కును సమ్మె చేసే హక్కును సమస్యలపై పోరాటం చేసే హక్కులను నిరాకరిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించే సమ్మెలో కార్మికులు అంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కోడులలో పొందుపరిచిన అంశాలు కార్మిక వర్గానికి తీవ్రమైన వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యుత్ సవరణ చట్టం విత్తన సవరణ చట్టం గ్రామీణ ఉపాధి హామీ పథకం తదితర చట్టాలను కార్పోరేట్లకు అనుకూలంగా మారుస్తూ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిర్వహించే సార్వత్రిక సమ్మెలో కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రహదారి నిర్మాణంతో తొలగిన ఇక్కట్లు



**నడిగూడెం, జనవరి 27, ప్రభాతవార్త:**

నడిగూడెం గ్రామంలో ఐదవ వార్డులో గుబురుగా కంపచెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. కొంతకాలంగా ప్రజలు ఇబ్బందులు పడుతుండగా నూతన సర్పంచ్ గా దున్న శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, పాలకవర్గ సభ్యులతో చర్చించి కంప చెట్లను తొలగించి రహదారిని శుభ్రం చేశారు. దీంతో రాకపోకలకు సౌకర్యంగా మారింది. ఏళ్ల తరబడి ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలిగాయి. గ్రామంలో ఖాళీగా ఉన్న ఇంటి స్థలాలలో పెరిగిన కంపచెట్లను యజమానులు తొలగించాలని, ఖాళీ స్థలాలలో ఉపయోగపడే పండ్ల మొక్కలు, పూల మొక్కలను నాటాలని కోరారు. రహదారి శుభ్రంచేయటంతో ప్రజలు రాకపోకలకు పడ్డ ఇబ్బందులు తొలగడంతో ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు పోలీసుల నోటీసులు.



**కోదాడ, జనవరి 27, ప్రభాతవార్త :**

పోలీసు యాక్టు 30 అమలులో ఉన్న సందర్భంలో ఈ నెల 24న కోదాడ పట్టణంలో చలో కోదాడ నిరసన ర్యాలీ నిర్వహించటం నిబంధనల ఉల్లంఘన అని పేర్కొంటూ సోమవారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు పోలీసులు నోటీసులు అందించారు. నోటీసులపై ఆయన స్పందిస్తూ నిరసన ర్యాలీని తాము ప్రశాంతంగా నిర్వహించామని, ప్రజలకు , వాహనాల రాకపోకలకు ఎలాంటి అసౌకర్యం కలిగించలేదన్నారు. అయినప్పటికీ పోలీసులు అందించిన నోటీసులకు చట్టబద్ధంగా సమాధానం చెబుతానన్నారు

## మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల...

**...... కోదాడ, జనవరి 27, ప్రభాతవార్త :**

రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ లకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ను మంగళవారం విడుదల చేసింది. నేటి నుండి 30 వ తారీకు వరకు నామినేషన్ల ప్రక్రియ, మూడవ తారీఖున నామినేషన్ ఉపసంహరణలతో నామినేషన్ ప్రక్రియ ముగుస్తుంది. ఫిబ్రవరి 11న ఎన్నికలు, 13న ఫలితాలు వెల్లడించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. కోదాడ మున్సిపాలిటీలో 35 వార్డులు ఉండగా మొత్తం ఓటర్లు 58,541. పురుష ఓటర్లు 28, 045, మహిళా ఓటర్లు30484, ఇతరులు 12 మంది ఉన్నారు. 35 వార్డులకు గాను 91 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు.

## దోమల నివారణ మందు పిచికారి

**నడిగూడెం, జనవరి 27, ప్రభాతవార్త**

:మండలంలోని ఎక్లాష్ఖాన్‌పేట తండాలో గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా గ్రామ సర్పంచ్ ధరవత్ వరలక్ష్మి, వెంకట రమణ ఆధ్వర్యంలో దోమల నివారణ మందు మంగళవారం పిచికారి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ దోమల తో కలిగే వ్యాధులను నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు అత్యంత అవసరమని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారి జీవనం సవ్యంగా సాగుతుందని, ఆరోగ్యవంతమైన సమాజమే గ్రామ అభివృద్ధికి పునాది అవుతుందని పేర్కొన్నారు. గ్రామంలో పరిశుభ్రత, దోమల నివారణ వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శోభన్ వర్మ, జీపీ సిబ్బంది, అలాగే గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరిస్తా



**నడిగూడెం, జనవరి 27, ప్రభాతవార్త:**

విద్యార్థులు తమ ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఇష్టంతో చదవాలని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ అధ్యక్షతన సర్పంచ్ ,ఉప సర్పంచ్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి మొక్కలను బహూకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి, విద్యార్థుల నమోదుకు కృషి చేస్తానని తెలిపారు. పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. పాఠశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేయబడిన హౌస్ కెప్టెన్స్ కు, పాఠశాల లీడర్స్ కు బ్లేజర్, షాచేలు, పూలను సర్పంచ్, ఉప సర్పంచ్, ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, శ్రీనివాస్ రెడ్డి, చైతన్య, అరుణ జ్యోతి, హరిత, తిరుమల, సునీత, సరిత, కల్పన, యశోధర విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీ నుండి స్వచ్ఛందంగా వైదొలిగా



**నడిగూడెం, జనవరి 27, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ నుంచి తానే స్వచ్ఛందంగా పార్టీ మారానని వల్లేపు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీలో ఇమడలేక కాంగ్రెస్ పార్టీ విధానాలు సిద్ధాంతాలు పార్టీలో క్రమశిక్షణ లేకపోవడం అదేవిధంగా పార్టీని గ్రూపులుగా విభజించి పార్టీలో జరుగుతున్న అంతర్యుద్ధాలు కారణంగానే కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి వచ్చానని అన్నారు. పార్టీ మారిన తర్వాత సస్పెండ్ చేశామని అనడం విడ్డూరమని అన్నారు . గత మూడు సంవత్సరాల క్రితం నేను టిడిపి నుండి కాంగ్రెస్ లోకి వచ్చానని శాసనసభ , లోక్ సభ ,సర్పంచ్ ఎన్నికల్లో ప్రచారం చేసి పార్టీకి పూర్తి న్యాయం చేశానని పార్టీకి ఎలాంటి నష్టం కలిగించలేదని గ్రూపు రాజకీయాల తో తనను, సహచరులను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. గత కొన్ని రోజుల క్రితమే తాను పార్టీ మారుతున్నానని పార్టీ ముఖ్య లందరికీ తెలిసినప్పటికీ ఇలాంటి వాక్యాలు చెయ్యడం హాస్యాస్పదమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దున్న సుధాకర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్, కార్యదర్శి కాసాని సతీష్, పార్టీ నాయకులు పల్లపు తిరుమలేష్, మేకల వీరబాబు, బడుగుల వెంకటేష్, గుంజా పెద్ద వెంకన్న, గుంజా వీరబాబు, తంగెళ్ల మహేష్, మండవ అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## సీఎం కప్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

**అనంతగిరి జనవరి 27 ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2026 క్రీడా పోటీలను గ్రామీణ యువత,క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో హరి సింగ్ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈనెల 29న మండల పరిధిలోని శాంతినగర్ జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో మండల స్థాయిల్లో నిర్వహించే సీఎం కప్2026 క్రీడా పోటీలు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ పోటీలు క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి, క్రీడారంగంలో ఉన్నత స్థానానికి ఎదగడానికి సువర్ణావకాశమని, పోటీలను విజయవంతం చేయాలని కోరారు. గ్రామస్థాయిలో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులందరూ పాల్గొని తమ ప్రతిభను కనబరిచి జిల్లా, రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాలని సూచించారు.

## బొజ్జగూడెంలో ఎల్ఈడి లైట్లు వేయించిన సర్పంచ్

**అనంతగిరి జనవరి 27 ప్రభాత వార్త:**



మండలం పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామంలో మంగళవారం సర్పంచ్ గుగులోతు నీలబాయి శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఎల్ఈడి వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. తాగునీరు, పారిశుద్ధం, వీధి దీపాలు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, గ్రామంలో అవసరమైన చోట వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని. గ్రామంలో వీధి దీపాల సమస్య లేకుండా చూస్తామన్నారు. గ్రామ అభివృద్ధే ధ్యేయంగా అనుక్షణం కృషి చేసేందుకు తమ పాలకవర్గం సిద్ధంగా ఉందన్నారు. గ్రామ సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని అన్నారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలుపుతమాని హామీ ఇచ్చారు. వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు సర్పంచ్ ను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## 327 డైరీ క్యాలెండర్ ఆవిష్కర



**అనంతగిరి జనవరి 27 ప్రభాత వార్త:**

టీఎస్ఈఈ యూనియన్ 327 ఐఎన్టియుసి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కిన్నెర సుధాకర్ అధ్యక్షతన విద్యుత్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2026 నూతన సంవత్సర యూనియన్ డైరీ, క్యాలెండర్ ను యూనియన్ సభ్యులతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు కందిబండ వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు టి సురేష్ పాల్గొని మాట్లాడారు విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సేవలు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కీలకమని తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ కార్మికులు తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ శాఖ పురోగతిలో భాగస్వాములవుతున్నారని ప్రశంసించారు. ఉద్యోగుల సంక్షేమం, సమాన అవకాశాలు, సామాజిక న్యాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జాయింట్ సెక్రెటరీ షేక్ గులాం హుస్సేన్, డివిజన్ కోశాధికారి పి సుధాకర్ రావు, మునగాల సబ్ డివిజన్ అధ్యక్షులు బి పాండు నాయక్, గౌరవ సలహాదారుడు పి ప్రసాద్, సభ్యులు పి నరసింహారావు, బి.బగ్గు, కే కృష్ణ, ఎండి జహీరుద్దీన్, యం. వెంకటేశ్వర్లు, పి చక్రపాణి, ఎం ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

**జిల్లా ఇన్చార్జ్ మంత్రి లక్ష్మణ్**

**హాలియా, ప్రభాత వార్త, జనవరి 27:**

మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బీఫాం ఇచ్చిన అభ్యర్థులను గెలిపించుకోవాలని జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. మంగళవారం హాలియా లక్ష్మీ నరసింహా గార్డెన్స్ లో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి తో కలిసి మున్సిపాలిటీ ఎన్నికల సన్నాక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డిసిసి అధ్యక్షులు కైలాస నేత, నాయకులు కర్నాటి లింగారెడ్డి ,తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, కుందూరు వెంకటరెడ్డి, ఇరిగి పెద్దులు, వెంపటి శ్రీనివాస్, పాండు నాయక్, మజారుద్దీన్, చింతల చంద్రారెడ్డి, గౌనీ రాజా రమేష్ యాదవ్, చల్లమట్టారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, భాస్కర్ నాయక్, అంకతి సత్యం, రిక్కల కొండారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి, వల్లపురెడ్డి, శివ మారయ్య, పాంపాటి శ్రీనివాస్, నిర్మటివెంకటరెడ్డి కరుణాసాగర్, కుందూరురాజేందర్రెడ్డి పోదిల కృష్ణ జూపల్లి శ్రీనివాస్ చందు నాయ క్ అన్వర్ మంద నరేందర్ రెడ్డి, గడ్డం రమణయ్య మందా నర్సిరెడ్డి మోహన చారి శేఖర్ పాల్గొన్నారు.

## సంక్షేమ వసతిగృహాల లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత నివ్వాలి.

**త్రిపురారం, జనవరి 27. ప్రభాతవార్త:.**

మండలంలోని వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రాధాన్యత నివ్వాలని మండల ప్రత్యేక అధికారి వీ. లీల అన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని గిరిజన మినీ గురుకుల పాఠశాలతో పాటు ఎస్సీ, బీసీ బాలుర, బాలికల సంక్షేమవసతి గృహాలను ఆమె ఆకస్మికంగా సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారు. తరగతి గదులు, వంటగది, వాష్ రూము తదితర ప్రాంతాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వము నిర్దేశించిన మెనూ ప్రకారము వంటలు శుభ్రంగా అందించాలన్నారు. వంట సరుకులతో పాటు వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బంది పరిశుభ్రతను పాటించి వండి



వార్చాలన్నారు. వసతి గృహాల్లో అందుతున్న సౌకర్యాలపై విద్యార్థులను ఆరా తీయగా స్టడీ చైర్స్ కావాలన్నారు. విద్యార్థులకు ఉపయోగపడేలా దాతల సహకారంతో పలు పుస్తకాలను సేకరించి గ్రంథాలయంగా ఏర్పాటు చేయాలన్నారు. రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని, విధులకు గైర్హ జరైన సంక్షేమ వసతిగృహ నిర్వాహకులను రికార్డులతో సహ తమను సంప్రదించాలన్నారు. ఆమె వెంట తహశీ ల్దార్ గాజుల ప్రమీల, ప్రిన్సిపల్ భారతి, స్థానిక గ్రామ పాలన అధికారిఅవిరెండ్ల సైదులు, వసతి గృహ నిర్వాహకులు తదితరులున్నారు.

## నిడమనూరు తహసిల్దార్ కు అభినందనలు

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి27**

మండల కేంద్రం లోనిరెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణయ్యకు రెవిన్యూ శాఖలో చేపట్టిన సేవలకు గుర్తించిన ప్రభుత్వము గణతంత్ర దినోత్సవం రోజున మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ చేతుల మీద ఉత్తమ అవార్డు తీసుకున్నారు. అవార్డు వచ్చినందుకు మంగళవారం రెవిన్యూ కార్యాలయంలో తాసిల్దార్ కృష్ణయ్యను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం శాలువాలతో ఘనంగా సత్కరించారు. పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బైరెడ్డి



వెంకటరెడ్డి,నాయకులు మాజీ జెడ్పిటిసి నందికొండ మట్టా రెడ్డి, వెనిగండ్ల సహకార సంఘం డైరెక్టర్, పోలె రవి, నాయకులు పొంతే, యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోలె దేవిడ్, మాజీ ఎంపీటీసీ , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టపాకాయల తయారీ కేంద్రంలో మంటలు

**.. పేలిన టపాకాయలు .. భయాందోళనకు గురైన బాపూజీ నగర్ వాసులు .. గతంలో అగ్ని ప్రమాదం .. పట్టించుకోని అధికారులు**



**మిర్యాలగూడ, జనవరి 27 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణం లోని బాపూజీ నగర్ లో ఓ టపాకాయల తయారీ కేంద్రంలో మంగళవారం అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో గోదాంలో నిల్వ చేసిన టపాకాయలు భారీ శబ్దం చేస్తూ ఒక్కసారి గా పేలి పోయాయి. దీంతో మంటలు వ్యాపించి సమీపంలోని నివాస గృహంలో డోర్ కర్టెన్లు తగుల బడ్డాయ్. భారీ స్థాయిలో టపాసులు పేలిన శబ్దం తో కాలనీ వాసులు భయాందోళనకు గురయ్యారు. ఇండ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. విషయన్ని అగ్నిమాపాక అధికారులకు సమాచారం ఇవ్వగా మిర్యాలగూడ హాలియాల నుంచి అగ్నిమాపక వాహనాలు వచ్చి మంటలు ఆర్పివేశారు. గతంలో కూడా ఇదే తరహా అగ్ని ప్రమాదం జరిగిన అధికారులు మాత్రం పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంఘటన స్థలాన్ని మిర్యాలగూడ వన్ టౌన్ సీఐ నాగభూషణరావు, తహసిల్దార్ శ్రీనివాస్. అగ్నిమాపక అధికారి యాదగిరి లు పరిశీలించారు. అగ్ని ప్రమాదం ఘటన పై విచారణ చేస్తున్నారు.

## మొదలైన మున్సిపల్ ఎన్నికలు

**తిరుమలగిరి, జనవరి 27 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికలు మొదలయ్యాయి ఈనెల 27న నోటిఫికేషన్ విడుదల కాగా నేటి అనగా 28 నుండి నామినేషన్ ప్రక్రియ మొదలవుతుంది 30 న ముగుస్తుంది 31న నామినేషన్లను పరిశీలన చేస్తారు ఫిబ్రవరి 1 నుండి 3 తారీకు వరకు నామినేషన్లను ఉపసంహరణ చేసుకునేవారు చేసుకుంటారు ఈనెల 11న ఎలక్షన్లు నిర్వహిస్తారు ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు మరియు ఫలితాలు వెలువడతాయి వీటికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు తిరుమలగిరి మునిసిపాలిటి మొత్తం 15 వార్డులకు గాను ఓటర్లు 15455. వీరిలో పురుషులు 7638 మహిళలు 781 7 వారి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు ఓటర్లు వార్డుల వారీగా పురుషులు.మహిళలు మరియు అధికారులు ఏర్పాటు చేశారు ఒకటో వార్డులో పురుషులు.557 మహిళలు 535 మొత్తం 1092. రెండవ వార్డ్ లో పురుషులు.442 మహిళలు 482. మొత్తం.924. మూడో వార్డులో పురుషులు 593.మహిళలు 629. మొత్తం 1222 నాలుగో వార్డ్ లో. పురుషులు. 543. మహిళలు.560. మొత్తం.1103. ఐదో వార్డులో పురుషులు.674. మహిళలు.655 మొత్తం .1329.ఆరో వార్డులో పురుషులు.498. మహిళలు.531. మొత్తం.1029 ఏడో వార్డులో పురుషులు.585. మహిళలు.565. మొత్తం.1150. ఎనిమిదో వార్డులో పురుషులు.493. మహిళలు.488. మొత్తం.981. తొమ్మిదో వార్డులో పురుషులు.557. మహిళలు.536. మొత్తం.1093. పదో వార్డులో పురుషులు.459. మహిళలు.482. మొత్తం.941. 11వ వార్డులో పురుషులు.492. మహిళలు.497. మొత్తం.989. 12 వార్డులో పురుషులు.454. మహిళలు.528. మొత్తం.982. 13 వ వార్డులో పురుషులు.470. మహిళలు.490. మొత్తం.960. 14 వ వార్డులో పురుషులు.434. మహిళలు.418. మొత్తం.852 15వ వార్డులో పురుషులు.387. మహిళలు.421. మొత్తం.808 వార్డుల వారీగా తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలు సంబంధించి వార్డుల వారీగా ఓటు హక్కును ఫిబ్రవరి 11న వినియోగించుకోనున్నారు.




## నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

హాలియా, ప్రభాతవార్త, జనవరి 27: హాలియా మున్సిపాలిటీకి నేడు బుధవారం నుండి 30వ తేదీ వరకు నామినేషన్ లు స్వీకరించనున్నట్లు హాలియా మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం హాలియా పురపాలక సంఘ భవన్లో జరిగిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీలో నాలుగు నామినేషన్ల హాల్స్ ను ఏర్పాటు చేసినట్లు, నామినేషన్ల స్వీకరణకు ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని తెలిపారు. 30వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు మున్సిపల్ ఆవరణలో ఉన్నవారికి నామినేషన్ వేయడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు పూర్తి చేయడానికి సహాయకులు ఉంటారని తెలిపారు. అదేవిధంగా హాలియా మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులలో 12, 807 మంది ఓటర్లు ఉండగా, అందులో 6,200 మంది పురుషులు, 6,529 మంది మహిళలు, ఇద్దరు ఇతరుల ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు

## ప్రభుత్వ పాఠశాలకు దాతల చేయూత అభినందనీయం

**హాలియా, ప్రభాతవార్త జనవరి 27:**

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని పులిమామిడి గ్రామ సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం అనుముల మండలం పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో గ్రామానికి చెందిన



కందిమల్ల జానారెడ్డి 10000, రూపాయలతో లైబ్రరీ పుస్తకాల కోసం రెండు ర్యాక్ లు , మంచినీటి కోసం స్టీల్ ట్యాంక్, మరియు మాలే జానారెడ్డి 3000 రూపాయలతో ఆట వస్తువు్వ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా బ్రీ శైలజ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నామని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకొని ప్రోత్స హించాలన్నారు. అనంతరం దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. వార్డు మెంబర్ నాగమ్మ, లక్ష్మయ్య పాఠశాల కమిటీ చైర్మన్ ధనమ్మ, ఉపాధ్యాయులు నరసింహా చారి, రవీంద్రాచారి, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, సంధ్య, ఉమారెడ్డి, వినోద తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సీఎం కప్ పోటీలు

**పెద్దవూర, జనవరి 27 ప్రభాతవార్త**

జనవరిమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 29 30 తేదీలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఉమాదేవి ఒక ప్రకటన తెలిపారు ఈ పోటీల్లో యువకులతో పాటు పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనవచ్చును తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు తప్పనిసరిగా సీఎం కప్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ పొంది ఉండాలని తెలిపారు. మండల స్థాయిలో కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 29న పెద్దవూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు రిపోర్ట్ చేయాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నియోజకవర్గస్థాయిలో పంపిస్తామన్నారు. ఇట్టి అవకాశాన్ని యువత విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

## హత్య కేసులో నిందితుల రిమాండ్

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 27:**

హత్య కేసులో నిందితులైన వారిని కోర్టుకు హాజరు పరిచామని హాలియా సీఐ సతీష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24వ తేదీన హాలియాలో జరిగిన సుంకిరెడ్డి అనసూయమ్మ హత్య కేసుల్లో నిందితులైన చినపాక రాములు, భార్య ధనలక్ష్మి , వారి పెంపుడు పెద్ద కొడుకు అయినా గౌరిలను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. మంగళవారం నిడమనూరు కోర్టులో హాజరు పరచగా వారిని 14 రోజుల రిమాండ్ కు పంపించారు.

# దమ్ముంటే మళ్లీ రాజీనామా చేయగలవా.

**.అసంపూర్తి పనులు పూర్తి కావాలంటే**
**బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి**
**ఓటరుకు క్వార్టర్ ఇవ్వకుండా గెలవ గలవా.**
**పనులు మావి ప్రచారం మీది**
**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే**
**కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సవాల్**

చండూరు,జనవరి27,ప్రభాతవార్త:





నియోజకవర్గ ప్రజలకు బీరు,బిర్యాని రాజకీయాలు పరిచయం చేసిన రాజగోపాల్ రెడ్డి ఇప్పుడు మద్యం అమ్మకాలపై నిబంధనలు పెట్టటం విడ్డురంగా ఉందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం చండూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రారంభమై నేటికీ అసంపూర్తిగా వున్న దోభి ఘాట్,సమీకృత మార్కెట్,మున్సిపల్ భవనం,స్మశాన వాటిక అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.అనంతరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మద్యం అమ్మకాల సమయంపై ప్రభుత్వంతో మాట్లాడకుండా తన నాయకులతో వైన్స్‌లపై దాడులు చేయించటం ఎందుకని ప్రశ్నించారు.త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓటరుకు క్వార్టర్ ఇవ్వకుండా గెలవగలవా అని సవాల్ విసిరారు.నీ అండదండలతో రోడ్డు విస్తరణ పనుల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు వసూళ్లు చేసింది వాస్తవం కాదా,దేవుణ్ణి గుళ్లో చర్చకు సిద్ధమా దాంట్లో నీ వాటా ఏంత అంటూ ఆయన నిలదీశారు. రాని మంత్రి పదవి గురించి పదేపదే మాట్లాడటం కంటే యూరియ, పెన్షన్లు, మహిళలకు ఇస్తామన్నా స్కూటీలు,పద్మశాలీల రుణమాఫీ,త్రిఫ్ట్ రంగులపై,నూలుపై సబ్సిడీలు బందుచేయటంపై ఎందుకు మాట్లాడరు,మంత్రి పదవి రాదనీ భయమా అన్నారు.మా పార్టీ కార్యకర్తలను, ప్రజాప్రతినిధులను బెదిరించి కాంగ్రెస్‌లో చేర్చుకోవటానికి ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారని, ఉద్యమపార్టీలో వున్న మేము మీ బెదిరింపులకు బయపడమన్నారు.రాష్ట్రంలో తక్కువ జనాభావున్న చండూరును మున్సిపాలిటీగా ఏర్పాటు చేసామన్నారు.చండూరు రూపురేఖలు మార్చాలని 40 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేసామన్నారు.మా ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ప్రారంబించిన పనులు ప్రస్తుత ఎమ్మెల్యే నేటికీ పూర్తి చేయలేకపో యారన్నారు.మున్సిపల్ ప్రజలతాగునిటీ సమస్యను తీర్చటానికి 12కోట్ల అమృత్ నిధులు మంజూరు చేయించనాన్నారు.30పడకల ఆసుపత్రికి నిధులు మంజూరు చేసినా నేటికీ పనులు ప్రారంభించలేదు కానీ వందపడకల ఆసుపత్రి అంటూ ఎమ్మెల్యే ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు.తన రాజీనామా ద్వారానే నియోజకవర్గానికి నిధులు వచ్చాయాని అంటున్న ఎమ్మెల్యే దమ్ముంటే మళ్ళీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గంలో రెండున్నర సంవత్సరాలుగా అభివృద్ధి శూన్యంఅని ఇప్పటికైనా ఎమ్మెల్యే ముఖ్యమంత్రి,మంత్రులను కలిసి అభివృద్ధి నిధులు తీసుకరావాలని హితవు పలికారు.మున్సిపాలిటీలో అసంపూర్తి పనులు పూర్తి కావాలంటే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలాని ప్రజలను కోరారు.ఈ ఎన్నికల్లో పదికి పది వార్డులు బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ గోపగాని వెంకట్‌నారాయణ గౌడ్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న,మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్,మాజీ ఎంపీపీ తోకల వెంకన్న,బొడ్డు సతీష్ గౌడ్,నకిరకంటి రామలింగం,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తెలుకుంట్ల చంద్రశేఖర్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యాత్తపు మధుసూదన్ రావు,వివిధ గ్రామాల సర్పంచ్‌లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంకేతికతను సన్మార్గంలో వినియోగించుకోవాలి

కొండమల్లేపల్లి,జనవరి27,ప్రభాతవార్త:



యువత,విద్యార్థులు సాంకేతికను సన్మార్గంలో వినియోగించుకున్నప్పుడే అద్భుతమైన ఫలితాలు వస్తాయని స్థానిక శ్రీక్రాంతి జూనియర్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థిని, తాండూరు ఎసిడిపిఓ టి.శ్రీ లక్ష్మి తెలిపారు. మంగళవారం కళాశాలలో సీనియర్ విద్యార్థులకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశానికి ఆమెముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని,విద్యార్థి దశలోనే ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధన కొరకు నిరంతరం రాజీపడకుండా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ టి.విష్ణువర్ధన్ రెడ్డి,డైరెక్టర్లు కేసాని లింగారెడ్డి,వి.శ్రీనివాస్‌రెడ్డి,డాక్టర్ ఎస్ శంకర్,భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతు. శ్రీక్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ల అశోక్,గోవర్ధన్‌రెడ్డి అధ్యాపకులు చిన్నానాయక్,నరేంద్రచారి, శేఖర్, నాగయ్య,శివ,కృష్ణ,బుచ్చయ్య,వెంకటేశ్వర్లు దీపక్,స్నేహ,లిఖిత,స్రవంతి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణమహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

కొండమల్లేపల్లి,జనవరి27,ప్రభాతవార్త:



శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి తృతీయ వార్షిక కళ్యాణ మహోత్సవానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌ను ఆహ్వానిస్తూ, ఆలయ కమిటి సభ్యులు మంగళవారం ఆహ్వానపత్రిక అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి,కేశ్యతండా సర్పంచ్ రామావత్ రాజు నాయక్,గుర్రపుతండా సర్పంచ్ రామావత్ సేవ్యానాయక్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలో వేలకోట్ల అవినీతి..?: మాజీ ఎమ్మెల్యే మల్లయ్య

.కోదాడ,జనవరి 27, ప్రభాతవార్త :

పౌర సరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా వేలకోట్ల అవినీతి అక్రమాలకు పాల్పడిన ఉత్తంకుమార్ రెడ్డిని మంత్రివర్గ నుండి బర్త్ రఫ్ చేసేదాకా తన పోరాటం ఆగదని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం కోదాడలోని ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.సీఎంఆర్ఎఫ్ అవినీతి అంశంలో తనను అభాసుపాలు చేసేందుకే దళిత బిడ్డ రాజేష్ ను పోలీసులు చిత్రహింసలకు గురిచేసి చంపిన ప్రధాన బాధ్యుడైన తమ సామాజిక వర్గానికి చెందిన చిలుకూరుఎస్సై సురేష్ రెడ్డిని కాపాడుకునేందుకు ఉత్తమ్ దంపతులు వడిగట్టారని విమర్శించారు . ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధారాలతో సహా రిమాండ్ లోనే పోలీసులు చంపారని నిరూపించినప్పటికీ ఇప్పటివరకు ఎస్ఐ ని సస్పెండ్ చేయకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే వారిపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, మంత్రివర్గం నుండి తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై తాను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధిష్టానం రాహుల్ గాంధీ, ఖర్గే,కేసి వేణుగోపాల్ కు లేఖ పంపినట్టు పేర్కొన్నారు. అధికార పార్టీ కార్యకర్తలా వ్యవహరిస్తూ, వాట్సాప్ గ్రూపులో వ్యక్తిగత మెసేజీలు పెడుతూ టిఆర్ఎస్ నేతలను కించపరుస్తూ తన బాధ్యత మరచినందునే పట్టణ సీఐపై ఇప్పటికే తాను ఎస్పీ, డీజీపీకి ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. మిల్లర్ల నుండి రెండు వేల కోట్లు ముక్కు పిండి వసూలు చేశారని ఆరోపించారు. ఆయన చేసిన అవినీతిపై తమ వద్ద ప్రతిదానికి సాక్షాదారాలు ఉన్నాయని, మంత్రి పదవి నుండి తొలగించేదాకా వదిలిపెట్టనన్నారు. తన జీవితం తెరిచిన పుస్తకం అని, 20 సంవత్సరాల కాలంలో రాజకీయాల్లో కోట్ల రూపాయలు నష్టపోయానే కానీ ఎక్కడ కక్కుర్తి పడలేదన్నారు. అవినీతి అంశంలో బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. మంత్రి తన అవినీతి బట్టబయలు ను ప్రశ్నించకుండా, దళిత బిడ్డ రాజేష్ దుర్మరణం పై తమ దంపతులపై వస్తున్న ఆరోపణలను పక్కతోవ పట్టించేందుకు తమ పార్టీ అనుచరులతో దిష్టిబొమ్మలు తగలబెట్టిస్తున్నారని, ఇదేమి తనకు కొత్త కాదని, కోదాడలో అడుగుపెట్టిన దగ్గర నుండి ఇప్పటివరకు ఆయన చేయని కుట్ర లేదన్నారు. అవినీతిని కప్పుపుచ్చుకునేందుకు మధ్యవర్తులతో బీఆర్ఎస్ లో చేరేందుకు కూడా దిగజారాడని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ సమయంలో ఆయకట్టు చివరి ప్రాంతమైన మోతే,నడిగూడెం,మునగాల వరకు ఎస్సారెస్పీ నీళ్లతో బీడు భూములు సస్యశ్యామలమైతే, నీళ్ల మంత్రిగా ఉన్న ఉత్తం హయాంలో నేడు నేలమర్రి తదితర గ్రామాలలో తిరిగి బోర్లు వేసుకునే దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# మునుగోడు వార్త

## అధికారులకు సమ్మె నోటీసులు అందజేత



మర్రిగూడ జనవరి 27 ప్రభాతవా

మర్రిగూడ మండలం ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించి మంగళవారం మర్రిగూడ మండలంలో ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో పిహెచ్‌సీ డాక్టర్ శాలిని మేడంకి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల పంచాయతీ అధికారికి కార్మికులు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య పాల్గొని మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌ను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న జారీ చేసిన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే విద్యుత్ సవరణ చట్టం-2025ను ఉపసంహరించుకోవాలని, పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పాత చట్టం ప్రకారమే కొనసాగించాలని కోరారు. కార్మికుల హక్కులను హరించే ఈ విధానాలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, కోయ మంజుల, వారాల శోభ, ఏర్పుల పద్మ, విజయ, లాలి, పార్వతమ్మ పాల్గొన్నారు. అలాగే గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామావత్ రాజు నాయక్, నక్క నరసింహ, సిల్వర్ మహేష్, వంపు ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం కమిషనర్ ఎల్.మల్లేశం

చండూరు,జనవరి27,ప్రభాతవార్త:




తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది.అందులో భాగంగా జనవరి 28 నుండి 30 వరకు ఉదయం 10:30నుండి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం తెలిపారు.మున్సిపాలిటీ 1,2,3 వార్డులకు మున్సిపల్ ఆఫీస్‌లోగల కౌన్సిల్‌హాల్ నందు, 4,5,6,7,8,9,10 వార్డులకు పంచాయతిరాజ్ గెస్ట్‌హౌస్ నందు నామినేషన్లకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని వెల్లడించారు..నామినేషన్ వేయు అభ్యర్థులకు సమాచారం కొరకు 1నుండి3 వార్డులకు మున్సిపల్‌ఆఫీస్‌లో,4 నుండి 10 వార్డులకు పక్కన ఉన్న పంచాయతి రాజ్‌గెస్ట్‌హౌస్‌లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.చండూరు మున్సిపాలిటీ ఎన్నికలకు సర్వం సిద్ధం అని ఆయన తెలిపారు.

## చండూరు ఎస్సైగా శివకుమార్

చండూరు,జనవరి27,ప్రభాతవార్త:



చండూరు ఎస్సైగా శివకుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ సిసిఎస్ నుండి చండూరు పోలీస్ స్టేషన్ బాధ్యతలు స్వీకరించారు.గతంలో పనిచేసిన ఎస్ఐ నర్సింగ్ వెంకన్న గుర్రంపోడు పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

# వీఐపీలకే పెద్ద పీటనా...ఆగ్రహించిన భక్తులు

**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 27**

జిల్లా నలుమూలల నుండే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి అనేక ప్రయాసలు గూర్చి స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు కల్యాణోత్సవంలో చేదు అనుభవాలు ఎదురయ్యాయి. నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం తెల్లవారుజామున జరిగిన శ్రీ రామలింగేశ్వర స్వామి పార్వతీదేవి అమ్మవార్ల దివ్య కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదిదంపతుల కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి అనేక ప్రాంతాల నుండి లక్షలాది మంది ప్రజలు భక్తులు తరలివరు వచ్చారు. కల్యాణోత్సవంలో పాల్గొనేందుకు ముందు రోజు నుండే టికెట్ల కోసం బారులు తీరారు. డబ్బులు వెచ్చించి కళ్యాణం టికెట్లు కొనుగోలు చేసిన వారు స్వామివారి మండపానికి దూరంగా కూర్చోవడం వీఐపీలుగా తరలివచ్చిన పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే కాకుండా కల్యాణోత్సవంలో టికెట్లు కొనుగోలు చేసి పాల్గొన్న భక్తులకు స్వామివారి కంకణాలు అందజేయకపోగా వీఐపీ లందరికీ వాటిని అందజేసీ భక్తులను అవమానపరిచారని,టికెట్ కొనుగోలు చేసి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తుడు చాపల శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆలయ కార్యనిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబును అడుగగా ఆయన పట్టించుకోకుండా ఎటువంటి సమాధానం ఇవ్వకుండా దాటవేశారని ఇది తమకు ఎంతో బాధను కలిగించిందని అన్నారు. 1000 రూపాయలు వెచ్చించి కళ్యాణ టికెట్ కొనుగోలు చేసినప్పటికీ కనీసం కంకణాలు సైతం కట్టలేదని మండిపడ్డారు. గతంలో ఎన్నడూ ఈ విధంగా జరగలేదు అన్నారు. స్థానికంగా ఉన్న భక్తులకే ఇటువంటి ఇబ్బందులకు గురిచేస్తే,సుదూర



ప్రాంతాల నుంచి వచ్చే వారి పరిస్థితిని చెప్పలేమని వారు ఈవో పై మండి పడ్డారు. కనీసం కళ్యాణ మండపాన్ని పూర్తిగా శుద్ధి చేయలేదని, కళ్యాణ మండపం పట్టిన బూజు అదే విధంగా కనిపిస్తుందని ఆగ్రహించారు. ఇది సరైనది కాదని ఎంతో విశిష్టత కలిగిన బ్రహ్మోత్సవాల కళ్యాణంలో ఈ విధంగా చేయడం తప్పన్నారు. ఈవో పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఆలయానికి చేరుకోవడానికి ఉపయోగపడే దారి నందుల వద్ద, కళ్యాణ మండపం వద్ద ప్రతి సంవత్సరం విద్యుత్ దీపాలంకరణ ఎంతో అద్భుతంగా ఉండేదని, ఈసారి అవి కూడా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల మంది నిరంతరం వస్తూ స్వామిని దర్శించుకుంటూ కానుకలు సమర్పించుకుంటున్న ఆదాయాన్ని సరైన మార్గంలో ఉపయోగించడం లేదని, దేవాలయంలో ఎన్నో అవినీతి అక్రమాలు జరుగుతున్నా, దేవాలయ గౌరవానికి భంగం కలిగించకూడదని ఇన్నాళ్లు మౌనంగా ఉన్నప్పటికీ రోజురోజుకీ అవినీతి అక్రమాలు మితిమీరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భక్తులకు సరైన న్యాయం చేయాలని,అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు చేపట్టాలని కోరారు.




## సొంతూరిపై మమకారం.. బడి అభివృద్ధికి సహకారం....

**..50,000 విలువైనా బెంచిలు, వాటర్ ఫిల్టర్ క్యాండిల్స్ బహుకరణ**

**దాత బొల్లు జేలెంధర్ రెడ్డిని సన్మానించిన ఉపాధ్యాయులు**

**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 27**



మండలంలోని చౌడంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి బొల్లు జేలంధర్ రెడ్డి అన్న కుమారుడు కీర్తిశేషులు బొల్లు సతీష్ రెడ్డి జ్ఞాపకార్థంగా ..50,000 వేలు విలువైన 10 బెంచిలు, అలాగే విద్యార్థులు త్రాగే నీరు వాటర్ ఫిల్టర్ క్యాండిల్ అందజేశారు. ఈ సందర్భంగా దాత బొల్లు జేలెంధర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయాలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి అన్నివేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం దాతను పాఠశాల తరపున శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంట స్వాతి వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ చెర్కుపల్లి కృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటరమణ భార్గవ్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలి

**: మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**


**చిట్యాల, జనవరి 27, ప్రభాతవార్త** రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని రెండో వార్డుకు చెందిన వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 1, 12 వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ సహాయంలో చిట్యాల మున్సిపాలిటీకి 40 కోట్లకు పైగా నిధులు తెచ్చి అభివృద్ధి చేసినట్లు వివరించారు. డంపింగ్ యార్డ్ విషయంలో ద్వంద వైఖరి అవలంబిస్తున్నారని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో డంపింగ్ యార్డ్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఎలాంటి



తీర్మానం చేయలేదని శివనేనిగూడెం గ్రామస్తులకు స్పష్టం చేశారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, మాజీ జెడ్పీటీసీ శేపూరి రవీందర్, పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, ఆగు అశోక్, బొబ్బల శివశంకర్ రెడ్డి, కమ్మంపాటి సతీష్, కందాటి రమేష్ రెడ్డి, జిట్టా శేఖర్, తిరుమల్ గిరి తదితరులు ఉన్నారు.

## వృద్ధాశ్రమంలో పండ్లు, బిస్కెట్లు పంపిణీ

**నార్కట్ పల్లి ప్రభాతవార్త జనవరి 27**



77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నార్కట్పల్లి వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పట్టణ కేంద్రంలోని ఆదరణ అనాథ వృద్ధాశ్రమంలో వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు మంచి కంటి సంతోష్ కుమార్ అంజలి దుర్గ మువ్వన్నెల జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. ఆశ్రమంలో ని వృద్ధులకు పండ్లు,బిస్కెట్లు,సబ్బులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ కార్యదర్శులు పసునూరి సంపత్ కుమార్ సుమ కోశాధికారులు గర్రె వెంకన్న,పల్లెర్ల నాగలక్ష్మి క్లబ్ సభ్యులు, సీనియర్ బిజెపి నాయకులు పాల్వాయి భాస్కరరావు, దాచేపల్లి రంగయ్య,ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు బిళ్ళ కంటి శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్, నల్లగొండ నాగరాజు, మంచి కంటి రత్నావతి,పల్లెర్ల ప్రవీణ్, పట్టణ ఆర్యవైశ్య నాయకులు,పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## మాట్లాడే కళతో నాయకులుగా ఎదగొచ్చు

**డా.బెల్లి యాదయ్య ప్రధానాచార్యులు**

**నకిరేకల్. ప్రభాతవార్త. జనవరి 27** మంగళవారం రోజు నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ ప్లేస్ మెంట్ సెల్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన స్పీక్ ఆఫ్ అండ్ సక్సీడ్ డే సందర్భంగా పబ్లిక్ స్పీకింగ్ కార్యక్రమానికి అధ్యక్ష వహించి మాట్లాడుతూ వేదికల మీద మాట్లా డటం ఒక కళ. మాట్లాడే కళతో గొప్ప నాయకులైన వ్యక్తులెందరో.విద్యార్థులు చదువులో భాగంగా కమ్యూనికేషన్ స్కిల్స్ తప్పనిసరిగా అలవరచుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. మారిన ప్రపంచీకరణానంతర పరిస్థితులలో నాయకత్వ లక్షణాలు, యాజమాన్య నైపుణ్యాలకు ఎంతో ప్రాముఖ్యత ఏర్పడిందని, కళాశాల స్థాయి నుండే విద్యార్థులు లీడర్ షిప్ క్వాలిటీస్,మేనేజరి స్కిల్స్ పెంపొందించుకోవడం ద్వారా ఏ రంగంలోనైనా రాణించవచ్చునని,విద్యార్థులందరూ పబ్లిక్ స్పీకింగ్ లో ఎప్పటికప్పుడు మెళకువలు తెలుసుకోవాలని డా.బెల్లి యాదయ్య అన్నారు.వైస్ ప్రిన్సిపాల్ నాగు,సీనియర్ అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్,హరిత కమ్యూనికేషన్ స్కిల్స్ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు అనంతరం పబ్లిక్ స్పీకింగ్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదిమంది విద్యార్థులకు కీ. శే. బెల్లి సాయిలు స్మారక నగదు పారితోషకాన్ని ప్రధాన చార్యులు అధ్యాపకుల ద్వారా అందజేశారు కార్యక్రమానికి కెరీర్ గైడెన్స్ ప్లేస్ మెంట్ సెల్ కన్వీనర్ డా.ఎం.శ్రీనివాసా చారి అనుసంధాన కర్తగా వ్యవహరించగా అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, డా. శంకర్, రవీందర్,నర్సింహాచారి, శివశంకర్, ఉపేందర్,సుభాషిణి, కార్యాలయ సిబ్బంది వెంకన్న,కార్తీక్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.



## 29,30 తేదీల్లో మండలస్థాయి సీఎం కప్ క్రీడలు

**ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాష్ రావు**



**కట్టంగూర్, జనవరి 27, ప్రభాతవార్త,** ఈనెల 29,30 తేదీలలో కట్టంగూర్ మండల కేంద్రంలోని కట్టంగూర్ హై స్కూల్ గ్రౌండ్ లో జరిగే మండల స్థాయి సీఎం కప్ క్రీడలు నిర్వహించబడునని కట్టంగూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెరుమాళ్ళ జ్ఞానప్రకాష్ రావు, మండల విద్యాధికారి అంబటి అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాష్ రావు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో ఉన్న యువత, పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు ఈ క్రీడలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి నియోజకవర్గ స్థాయిలో జరిగి సీఎం కప్ క్రీడలకు ఎంపిక కావాలని క్రీడాకారులకు సూచించారు. ఈక్రీడలలో పాల్గొనే వారు తప్పనిసరిగా సీఎం కప్ పోర్టల్లో రిజిస్ట్రేషన్ ను పొంది ఉండాలి అని వారు తెలిపారు. మండలస్థాయిలో కబడ్డీ, కోకో,వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించబడునని తెలిపారు. మండల స్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు 29న ఉదయం 10 గంటలకు కట్టంగూర్ హై స్కూల్ గ్రౌండ్ లో రిపోర్టు చేయవలెనని తెలిపారు.

## మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా

**చిట్యాల, జనవరి 27, ప్రభాతవార్త**




మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. నేటి నుండి మూడు రోజులపాటు జనవరి 30 వరకు నామినేషన్ల స్వీకరణ, జనవరి 31న పరిశీలన, ఫిబ్రవరి 11న ఎన్నికల పోలింగ్ 13న ఎన్నికల కౌంటింగ్ ను ఉంటుందని షెడ్యూల్లో వివరించారు. నేటినుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# దోరేపల్లి, పగిడిమర్రి గ్రామాలలో ముగిసిన ప్రత్యేక శీతాకాలపు శిబిరాలు

విద్యార్థులలో సేవ భావమే కాకుండా సమస్యలను

ధైర్యంగా ఎదుర్కొంటారు

ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్





**కనగల్ జనవరి 27, ప్రభాత వార్త:** నాగార్జున ప్రభుత్వ కళాశాల (అటానమస్) ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్1, యూనిట్6 వాలంటీర్లు కనగల్ మండలం దోరేపల్లి, పగిడిమర్రి గ్రామాల్లో నిర్వహించిన ఏడు రోజుల శీతాకాల ప్రత్యేక శిబిరం కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన విజయవంతంగా ముగిసింది. శిబిరం ముగింపు కార్యక్రమాన్ని పగిడిమర్రి గ్రామంలోని రైతు వేదిక వద్ద నిర్వహించారు. ఏడురోజుల పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామాభివృద్ధి, ఆరోగ్యం, పరిశుభ్రత, సామాజిక అవగాహన, మూఢనమ్మకాల నివారణ, ఓటరు అవగాహన వంటి అంశాలపై వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. వాలంటీర్లు చేసిన సేవా కార్యక్రమాలకు గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కనగల్ మండల ఎంపిడిఓ వేద రక్షిత హాజరై మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ అనేది సేవా దృక్పథాన్ని పెంపొందించే గొప్ప వేదిక అని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవను అలవర్చుకుంటే బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. గౌరవ అతిథిగా మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. రమణారెడ్డి పాల్గొని ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెరుగుతాయని పేర్కొన్నారు. మరో అతిథిగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి జగాల్ రెడ్డి పాల్గొని, గ్రామీణాభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విద్యార్థులలో సేవా మనోభావాన్ని పెంపొందించడమే కాకుండా, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని కూడా పెంచుతాయని అన్నారు. గ్రామాల్లో వాలంటీర్లు చేసిన సేవలు కళాశాలకే గర్వకారణమని, ఇటువంటి శిబిరాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య, యూనిట్ సిక్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కంబాలపల్లి శివరాణి వాలంటీర్ల కృషిని అభినందించారు. ఈ శీతాకాల ప్రత్యేక శిబిరం ముగింపు సందర్భంగా, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఏడురోజుల పాటు గ్రామాల్లో నిర్వహించిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా, కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథుల చేతుల మీదుగా వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వాలంటీర్ల కృషిని ముఖ్య అతిథులు ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జాజుల దినేష్, కదిరే నాగరాజు, డా. అంకుస్, గ్రామ సర్పంచ్ నాగవేలి నాగమణి, దోరేపల్లి సర్పంచ్ బక్క ఎల్లమ్మ, ఉపసర్పంచ్ మారగోనీ నిర్మల, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు గోలి జగాల్ రెడ్డి, పగిడిమర్రి సర్పంచ్ నాగవల్లి నాగమణి సైదులు, లింగారెడ్డి, లింగాల గూడెం సర్పంచ్ కదిరే సైదులు, పగిడిమర్రి ఉప సర్పంచ్ సత్యనారాయణరెడ్డి మరియు మాజీ సర్పంచ్ గోలి నర్సిరెడ్డి రవీందర్, దోరేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, పైడిమర్రి ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణమ్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కోమటి రెడ్డి ప్రతీక్ బొట్టుగూడ ప్రభుత్వ హైస్కూల్ ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ టౌన్ జనవరి 27, ప్రభాతవార్త:





నల్గొండ పట్టణంలోని కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ బొట్టుగూడ ఉన్నత పాఠశా లను రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ రోజుల్లో మనం చూస్తున్న సంప్రదాయ విద్య ఎక్కువగా మార్కులు, ర్యాంకుల చుట్టూనే తిరుగుతోందని, పిల్లలను ఆలోచించేందుకు కాకుండా కేవలం గుర్తుపెట్టుకుని పరీక్షలు రాయమని ఒత్తిడి చేస్తోందన్నారు. ఈ ఒత్తిడిలో పిల్లల సహజ కుతూహలం, సృజనాత్మకత నశించిపోతున్నాయని, చదువు ఒక ఆనందకరమైన ప్రయాణంగా కాకుండా ఒక పోటీగా మారుతోందన్నారు. ఈ పరిస్థితిని మార్చాలనే ఆలోచనతోనే మేము వాల్డార్ఫ్ విద్యా విధానం నుంచి ప్రేరణ పొందామని, వాల్డార్ఫ్ విద్య ప్రకారం పిల్లలు మూడు విధాలుగా ఆలోచన, భావన, కార్యాచరణ ఎదగాలన్నారు. అందుకే మా పాఠశాలలో అనుభవాత్మక విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నామని, గార్డెన్ పనుల ద్వారా సహనం నేర్పిస్తున్నామని, ప్రకృతితో అనుబంధం పెంచుతున్నామని తెలిపారు. కుండల తయారీ, రాయి చెక్కుదల ద్వారా ఏకాగ్రతను, సృజనాత్మకతను పెంపొందిస్తున్నామని, ఇసుకతో ఆటల ద్వారా పిల్లల కల్పనాశక్తిని విస్తరిస్తున్నామని, నృత్యం, యోగా ద్వారా శరీరం–మనస్సుకు సమతుల్యత తీసుకొస్తున్నాం అన్నారు. ఇండోర్ ఆటల ద్వారా సామాజిక, భావోద్వేగ నైపుణ్యాలను పెంచుతున్నామని, అదే సమయంలో పిల్లలు ఆధునిక ప్రపంచంలో పోటీ పడాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని కూడా మేము విస్మరించలేదన్నారు. అందుకే పూర్తిగా డిజిటల్ క్లాస్‌రూమ్స్ ఏర్పాటు చేశామని, ఆధునిక కంప్యూటర్ ల్యాబ్, స్టెమ్ విద్య పరిచయం, మంచి గ్రంథాలయం, స్పోర్ట్స్ రూమ్స్, లిఫ్ట్ సదుపాయం, స్మార్ట్ లెర్నింగ్ టూల్స్ ఇవన్నీ పిల్లలకు బలమైన సాంకేతిక అవగాహన ఇవ్వ డానికే అన్నారు. ఈ పాఠశాల సంప్రదాయ విద్యకు, వాల్డార్ఫ్ ప్రేరణతో కూడిన విద్యకు మధ్య ఉన్న సమతుల్యమైన సమ్మేళనమని, పాఠ్యాంశాలు మారవు కానీ వాటిని నేర్చుకునే విధానం మాత్రం మారుతుందని, అదే విషయాల్లో సృజనాత్మకతను, కార్యాచరణను, జీవన నైపుణ్యాలను జోడిస్తున్నామన్నారు. అందుకే మా పిల్లలు బలమైన మౌలిక అవగాహనతో ఎదుగుతారని, వారు పరీక్షలకు సిద్ధంగా ఉంటారని, వృత్తులకు సిద్ధంగా ఉంటారని, అంతకంటే ముఖ్యంగా పోటీ జీవితానికి సిద్ధంగా ఉంటారని మంత్రి తెలిపారు.

## నల్లగొండ వార్త

# రూ.30 లక్షల వ్యయంతో హెల్త్ ఎటిఎం - ప్రైమ్ టేర్ మిషన్, ఈసీజీ మిషన్ ప్రారంభించిన మంత్రి





**నల్గొండ టౌన్ జనవరి 27, ప్రభాతవార్త :** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను సులభంగా, వేగంగా అందించాలనే లక్ష్యంతో రూ.30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన హెల్త్ ఎటిఎం – ప్రైమ్ టేర్ మిషన్, ఈసీజీ మిషన్‌ను రాష్ట రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం జిల్లా ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రిలో క్రిటికల్ కేర్ విభాగంలో అత్యాధునిక యంత్రాలను ప్రారంభించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. గ్రామ స్థాయి నుంచే ఆధునిక నిర్ధారణ సౌకర్యాలు అందుబాటులోకి రావడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు ఖరీదైన ఆసుపత్రులకు వెళ్లకుండానే ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేయించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ హెల్త్ ఎటిఎంలో ఈసీజీ, బీపీ, బ్లడ్ షుగర్, పల్స్, బాడీ టెంపరేచర్, ఆక్సిజన్ సాచ్యురేషన్ వంటి పరీక్షలు తక్కువ సమయంలో నిర్వహించవచ్చని తెలిపారు. పరీక్షల ఫలితాలు డిజిటల్ రూపంలో వెంటనే లభించడం వల్ల వైద్యులు సరైన చికిత్స సూచించేందుకు సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. గ్లాకోమియా కంటి పరీక్ష ఈ కంటి పరీక్షలు చేస్తారు. కంటి విభాగంలో వచ్చే సమస్యలను రెట్టిన దెబ్బతిందా లేదా తెలుసుకోవడానికి ఉపయోగిస్తారు ప్రైమ్ టేర్ మిషన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సదుపాయాలు ప్రివెంటివ్ హెల్త్ కేర్ను బలోపేతం చేస్తాయని, హృదయ సంబంధిత వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడంలో ఈసీజీ మిషన్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి వివరించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇటువంటి హెల్త్ ఎటిఎంలను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక సంస్థల ఇంచార్జ్ కలెక్టర్ వై అశోక్ రెడ్డి, సూపర్డెంట్ నేత నరసింహారావు ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, స్థానిక అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కల్యాణోత్సవ ఆదాయం 17 లక్షలు

# గతం కన్నా పెరిగిన ఆదాయం....

**నార్కెట్ పల్లి, ప్రభాతవార్త జనవరి 27**

భక్తుల కోరికలు తీరుస్తూ వారి కొంగుబంగారంగా, దక్షిణ కాశీగా విరాజిల్లుతున్నటువంటి నార్కెట్పల్లి మండల పరిధిలోని చెరువుగట్టు గ్రామంలో ఉన్నటువంటి తెలంగాణలోనే రెండవ అతిపెద్ద శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా సోమవారం తెల్లవారుజామున జరిగినది. ఈ కళ్యాణ మహోత్సవ సందర్భంగా చెర్వుగట్టు గుట్ట పైన స్వామి వారి ప్రసాద విక్రయంల ద్వారా రూ.12,27,920, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.2,35,200, కళ్యాణ టికెట్ల ద్వారా రూ.1,95,000 , మరియు ఇతర ఆర్జిత సేవల ద్వారా రూ.33,500 లు అన్ని విభాగాల నుండి మొత్తం రూ. 16,91,620 ఆదాయం వచ్చిందని ఇట్టి ఆదాయం గత సంవత్సరము శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవములతో పోల్చి చూడగా ప్రస్తుత సంవత్సర ఆదాయం అధికంగా ఉందని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి సాల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉత్తమ సేవలకు అత్యుత్తమ పురస్కారం

కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న పంచాయతీ రాజ్ శాఖ డీఈ

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

: ఆలేరు పంచాయతీ రాజ్ శాఖ సబ్ డివిజనల్ డీఈ ఈగా విధులు నిర్వహిస్తూ అభివృద్ధి పనులు, ప్రజా సేవల్లో విశేష ప్రతిభ కనబరిచిన పంచాయతీ రాజ్ శాఖ డీఈ ఐ. హేమంత్ కుమార్ కు ఉత్తమ సేవల గుర్తింపుగా అత్యుత్తమ పురస్కారం లభించింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, పంచాయతీల్లో పారదర్శక పాలన, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాల్లో డీఈ అందించిన సేవలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అంకితభావంతో పని చేస్తే



తప్పకుండా గుర్తింపు లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ పురస్కారం తన బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తించేందుకు ప్రోత్సాహంగా నిలుస్తుందని డీఈ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

: ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో విశేష సేవలు అందించిన పంచాయతీరాజ్ శాఖ యాదగిరిగుట్ట మండల ఏఈ పూర్ణచందర్ రావుకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయడంలో ఆయన చూపిన నిబద్ధతను గుర్తించి ఈ గౌరవం కల్పించారు.అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలయ్యేలా నిరంతర పర్యవేక్షణ చేయడం, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లడం పూర్ణచందర్ రావు ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయన పనితీరును అభినందిస్తూ, ఇదే ఉత్సాహంతో ప్రజాసేవ కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.




# అభివృద్ధి చేస్తా ఆదరించండి

భూదాన్ పోచంపల్లి, జనవరి 27, (ప్రభాతవార్త):



మున్సిపాలిటీ కేంద్రంలోని వచ్చే మున్సిపాలిటీ ఎన్నికలలో ఐదో వార్డు జనసేన అభ్యర్థిగా పోటీకి సిద్ధంగా ఉన్నానని మైల మధు అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ... ఐదో వార్డు అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నానని యువకులు రాజకీయాల్లోకి వస్తే మరింత అభివృద్ధి చెందిందని ప్రతి ఒక్కరు ఓటు వేసి ఐదో వార్డు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.

# తండాల రోడ్లకు ఇరువైపులా కంపచెట్ల తొలగింపు

బీబీనగర్, జనవరి 27 ప్రభాతవార్త:



మండలంలోని కోక్య గాని తండా నుండి గన్నే గాని తండా, గోపగాని తండా నుండి రాముని గుండ్ల తండా మీదుగా బట్టుగూడెం వెళ్లే రహదారులకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లను రాముని గుండ్ల తండ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మంగళవారం తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు, గ్రామ ప్రజలు సురక్షి తంగా ప్రయాణించేందుకు రోడ్లకు ఇరువైపులా ఉన్న కంప చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని వార్డుల్లో నెలకొని ఉన్న సమస్యలను గుర్తించి, ప్రాధాన్యత అనుసరించి సమస్యలు పరిష్కరించడం తోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు విద్యుత్ అధికారుల సహకారంతో సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. తండాలను అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు శ్రావణి శ్రీనివాస్ నాయక్, వార్డు సభ్యులు దారావత్ రాజు నాయక్, జరుపుల లింగం నాయక్, భూక్యా సుధాకర్ నాయక్, పాచ్య నాయక్, రావి నాయక్ తదితరులు పాల్గొంటున్నారు.

# తాటి చెట్టు పై నుంచి జారిపడి గీత కార్మికుడి మృతి

గుండాల, జనవరి 27 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని సుద్దాల గ్రామానికి చెందిన గీత కార్మికుడు యామగాని బక్కయ్య గౌడ్ ( 58 ) మంగళవారం ఉదయం తాటి చెట్టు ఎక్కి కల్లు తీయుచుండగా ప్రమాదవశాత్తు కాలు జారి క్రింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, మార్గమధ్యంలోనే బక్కయ్య గౌడ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.సమాచారం అందుకున్న ఎస్సై తేజం రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.మృతుని కుటుంబానికి ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ అధికారులు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# హత్య కేసులో ముగ్గురి నిందితుల అరెస్ట్,

మరికొందరు పరారీ.... ద్విచక్ర వాహనం,

రెండు కత్తులు, ఫోన్లు స్వాధీనం....

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభావతవార్త:



యాదగిరిగుట్ట మండలం మైలారి గూడెం వద్ద ఠాగూర్ నిశాంత్ సింగ్ హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేయగా మరికొందరు పరారీలో ఉన్నట్లు ద్విచక్ర వాహనం, రెండు కత్తులు, స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు యాదగిరిగుట్ట పోలీసులు తెలిపారు. ఈనెల 23వ తేదీన రాత్రి మైలార్ గూడెం వద్ద హరిహర కాటేజ్ సమీపంలో యాదగిరిగుట్టకు చెందిన ఠాగూర్ నిశాంత్ సింగ్ (33) హత్యకు గురికాగా 24వ, తేదీన మృతుని అక్క దీపిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయింది. ఈనెల 25వ, తేదీన నమ్మదగిన సమాచారం మేరకు యాదగిరిగుట్ట నల్ల పోచమ్మ వాడకు చెందిన వనగంటి ఉపేందర్, యాదగిరిపల్లి కి చెందిన ఆకుల బాల మల్లేష్ లను సన్నిధి హోటల్ దగ్గర అదుపులోకి తీసుకోగా మైలార్ గూడెంకు చెందిన బెల్లంకొండ సాయికుమార్ ను ఇంటిదగ్గర అదుపులోకి తీసుకున్నారు. మరికొందరు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల దగ్గర నుండి హోండా యాక్టివా స్కూటీ హత్యకు ఉపయోగించిన రెండు కత్తులు, రెండు స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వివరించారు.

# ఘనంగా శ్రీ మార్కండేశ్వర స్వామి సహస్ర ఘటాభిషేకం



భూదాన్ పోచంపల్లి,జనవరి27, ప్రభాతవార్త:

మున్సిపల్ కేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామి దేవాలయ 49వ వార్షిక బ్రహ్మోత్స వాలు భాగంగా మంగళవారం రోజున శ్రీ మార్కండేశ్వర స్వామి సహస్ర ఘట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది, ఈ కార్యక్రమంలో శ్రీ మార్కండేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ సీత సత్యనారాయణ, భారత ఆంజనేయులు,అంకం యాదగిరి, గుర్రం కృష్ణ, ఐంజమూరి యాదగిరి,చిక్క వెంకటేష్,వనం కృష్ణ, జిట్ట చంద్రమౌళి, మెరుగు యాతి నందం, నక్క రామచంద్రం, ఆటిపాముల నాగేష్, బడుగు బాలమణి, గుండు జయలక్ష్మి కృదునుక పద్మావతి,పొట్టబతిని శిరీష తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు ఆహ్వాన పత్రిక అందచేత



భూదాన్ పోచంపల్లి,జనవరి27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కనుముకుల గ్రామంలో వచ్చేనెల 22 నుండి 27 వరకు జరిగే శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నివాసంలో దేవాలయ చైర్మన్ మాజీ జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కనుముక్కల ఉప సర్పంచ్ పడమటి మహిపాల్ రెడ్డి,నూకల దేవి, లింగస్వామి యాదవ్,కోట అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండమడుగు పాఠశాలకు కంప్యూటర్ బహుకరన

బీబీనగర్, జనవరి 27 ప్రభాతవార్త:



మండలంలోని కొండమడుగు ఉన్నత పాఠశాల కు దివంగత మాజీ ఉప సర్పంచ్ రామిడి రవీందర్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రామిడి బన్వ సాయిరెడ్డి మంగళవారం విద్యార్థుల కోసం కంప్యూటర్ ను బహుకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్, ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి, వార్డు సభ్యులు పెంట బోయిన భాను శ్రీ వేణు, కాడిగల్ల బాబురావు, మంద భాస్కర్, కడెం వెంకటేష్, బొడ్డు రజిత భాస్కర్, కడెం సంపూర్ణ కిరణ్, కనకబోయిన కిషోర్ నాయకులు గంజి సాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రం విడుదల

ఆత్మకూరు ప్రభాతవార్త:

ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం 2వ వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రాన్ని ఈరోజు దేవాలయ ప్రాంగణంలో విడుదల చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, బీసు చందర్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, వార్డు సభ్యులు గట్టు విశాల్ బండారు సత్యనారాయణ లోడి వెంకటయ్య, గందె సత్యనారాయణ, మరియు శివ స్వాములు, మాద నర్సయ్య, సుడి నర్సిరెడ్డి, బత్తిని శ్రీశైలం, నరసింహ, విజయ్, ఉపేందర్, సాయి, రవి చింటూ, వెంకటేష్ యాదగిరి,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు

మిర్యాలగూడ

వార్త

# వారానికి ఐదు రోజులు పని దినాలు అమలు చేయాలి

## మేనేజర్ అలివేలు

**మిర్యాలగూడ, జనవరి 27. ప్రభాత వార్త:.**

రిజర్వు బ్యాంకు మార్గ నిర్దేశాల మేరకు పనిచేస్తున్న వివిధ రంగాల బ్యాంకులలో వారానికి ఐదు రోజుల పని దినాలను అమలు చేయాలని నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మిర్యాలగూడ బ్రాంచ్ మేనేజర్ కందుకూరి అలివేలు అన్నారు. మంగళవారం బ్యాంకు ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఒక రోజు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలందించేందుకు బ్యాంకు సిబ్బందిపై పని భారం తగ్గించాలని, అందులో భాగంగానే తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది లక్ష్మీ ్రప్రసాద్, కరుణాకర్, కోటేశ్వరరావు, పి. లక్ష్మణ్,వి.ఆనంద్, శాంతిలత, మంజులత, లక్ష్మీ ్ర ప్రియ, భూదేవి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**మిర్యాలగూడ,జనవరి 27. ప్రభాతవార్త:.**

ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వం పేరుతో అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు అందిస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. దివ్యాంగుల వయోవృద్ధుల సాధికారక శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు చేయూతను అందించేందుకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ ఆర్. మమతతో కలిసి తెలంగాణ దివ్యాంగుల సహకార సంఘం సహకారంతో దివ్యాంగులకు ఎలక్ట్రిక్ వాహనాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు తమ దైనందిన దినచర్యలో భాగంగా వారికి



ఉపయోగపడేందుకు బ్యాటరీ వీల్ చైర్స్, ఎలక్ట్రికల్ మోటార్ త్రీ వీలర్స్ బైక్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి ఆయా వర్గాల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. వారికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. అనంతరం బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో హెల్మెట్లని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల సిడిపిఓ చంద్రకళ,అంగన్వాడి సూపర్వైజర్లు సిహెచ్ పద్మ,నజీమా బేగం రాధిక, నిహారిక,హేమా దేవి,వాణి, లీలా కుమారి, లక్ష్మీ ్ర,రజిని కవిత ( బీసీ ) తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర్ కి ఘన నివాళులు

**మిర్యాలగూడ, జనవరి 27 ప్రభాతవార్త**

స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనికులు, స్వర్గీయ తిరునగరు గంగాధర్ 6వ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం రాజీవ్ చౌక్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మోతు సిద్ధార్థ: సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ తండ్రి గంగాధర్ వర్ధంతి పురస్కరించుకొని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలోనాయకులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అన్నభిమోజు నాగార్జున



చారి, మగ్దూపాషా, శ్రీనివాస్ గౌడ్, మాజీద్, హతిరాం, కోలా రామస్వామి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణికుమార్, గయాజ్ , కోటేశ్వరరావు, ముఖేష్, ధైద వెంకటేష్, చౌదరి, కోల నాగరాజు తదితరులు పాల్గొన్నారు...

# మిర్యాలగూడలో నామినేషన్ల స్వీకరణకు రెండు కేంద్రాలు ఏర్పాటు

**మిర్యాలగూడ, జనవరి 27 ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసి ఈనెల 28 నుంచి 30 వరకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభించనున్న నేపథ్యంలో మిర్యాలగూడ మున్సిపాలిటి పరిధిలోని 48 వార్డులకు నామినేషన్లు స్వీకరించేందుకు రెండు కేంద్రాలను ఏర్పాటు చేశామని మున్సిపల్ కమీషనర్, సహాయ ఎన్నికల అధికారి జె.శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జ్యోతిరావుపూలే(బీసీ భవనం)లో 24 వార్డులకు సంబంధించిన నామినేషన్లు, అంబేద్కర్ భవనంలో 24వార్డుల నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అంబేద్కర్ భవనంలో నామినేషన్లు స్వీకరించే వార్డుల వివరాలు ఇలా ఉన్నాయి...రిటర్నింగ్ అధికారి1 కౌంటర్ వద్ద వార్డు నెం1,2లకు సంబంధించిన నామినేషన్లు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. అదేవిధంగా రిటర్నింగ్ అధికారి2 కౌంటర్ వద్ద వార్డు14, వార్డు33, వార్డు45, రిటర్నింగ్ అధికారి3 కౌంటర్ వద్ద వార్డు 15, వార్డు34, వార్డు 35, రిటర్నింగ్ అధికారి4 కౌంటర్ వద్ద వార్డు 04, వార్డు05, వార్డు16, రిటర్నింగ్ అధికారి5కౌంటర్ వద్ద వార్డు17, వార్డు 18, వార్డు36, రిటర్నింగ్ అధికారి6 కౌంటర్ వద్ద వార్డు38, వార్డు46,



వార్డు 47, రిటర్నింగ్ అధికారి"కౌంటర్ వద్ద వార్డు 19, వార్డు20, వార్డు 37, రిటర్నింగ్ అధికారి8కౌంటర్ వద్ద వార్డు06, 07, 21, జ్యోతిరావుపూలే బీసీ భవనంలో...రిటర్నింగ్ అధికారి9 కౌంటర్ వద్ద వార్డు8, వార్డు09, వార్డు 10, రిటర్నింగ్ అధికారి10 కౌంటర్ వద్ద వార్డు22, వార్డు 29, వార్డు 24, రిటర్నింగ్ అధికారి11కౌంటర్ వద్ద వార్డు25, వార్డు26, వార్డు27, రిటర్నింగ్ అధికారి12కాంటర్ వద్ద వార్డు39, వార్డు40, వార్డు 41, రిటర్నింగ్ అధికారి13కౌంటర్ వద్ద వార్డు28, వార్డు42, వార్డు 43, రిటర్నింగ్ అధికారి14కౌంటర్ వద్ద వార్డు 29, వార్డు44, వార్డు 48, రిటర్నింగ్ అధికారి15కౌంటర్ వద్ద వార్డు30, వార్డు31, వార్డు32, రిటర్నింగ్ అధికారి16కాంటర్ వద్ద వార్డు11, వార్డు12, వార్డు13 నామినేషన్లను స్వీకరిస్తారని కమీషనర్ తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ ఆర్వో జ్ఞానేశ్వరి ఉన్నారు.

# మున్సిపల్ఎన్నికలు,పారదర్శకంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలి.

**సూర్యాపేట, జనవరి 26, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల పారదర్శకంగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డి. జి. పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 116 మున్సిపల్, 7 కార్పొరేషన్ల కు ఎన్నికలు నిర్వహించు సందర్భంగా మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలనితెలిపారు.పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షి ంచాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

**మాడుగులపల్లి, జనవరి 27ప్రభాత వార్త**



వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలైన, సబ్సిడీలు,పంటల భీమాలు, ప్రభుత్వ పథకాలు,పిఎం కిసాన్,(డిబిటీ ) లాభాలు నేరుగా ఖాతాలో పడాలన్న.ఫార్మర్ రిజిస్ట్రీ చేయించు కోవాలని.ఇంకా చేయిం చుకోని రైతులు ఆధార్ తో లింక్ ఉన్న మొబైల్ నంబర్ తో,నేరుగా మాడుగులపల్లి రైతు వేదిక వద్ద,ఏఈఓ పార్వతి ని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించు కోవాలని ఏ ఓ శివరాం సూచించారు.

# మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా..

## .. .. నేటి నుంచి మూడు రోజులు నామినేషన్ల స్వీకరణ

**మిర్యాలగూడ, జనవరి 27 ప్రభాతవార్త**

ఎప్పుడు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. నేటి నుంచి మూడు రోజుల పాటు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరణ జరుగనుంది. మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో 48 వార్డులకు సంబందించి నామినేషన్ల స్వీకరణకు ఎన్నికల నిర్వాహకులు మున్సిపల్ అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు.. ఆయా కేటగిరిల వారీగా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రంతో పాటు తమ కుల ధ్రువీకరణ పత్రం ఓటరు జాబితాలో క్రమసంఖ్య, ప్రపోజర్ ఓటు కార్డు ను జతపర్చాల్సి ఉంటుంది. వేరే వార్డు కి చెందిన ఓటర్లయితే మున్సిపల్ కమిషనర్ ధ్రువీకరణ కలిగి ఉండాలి. అదేవిదంగా నో డ్యూస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి. రాజకీయ పార్టీల తరఫున పోటీ చేసే వారు పార్టీ బీ ఫారం సమర్పించాల్సి ఉంటుంది. స్వతంత్ర అభ్యర్థులు తమకు ఆసక్తి ఉన్న గుర్తులను సూచించాల్సి ఉంటుంది. నామినేషన్ల ను మున్సిపల్ కార్యాలయం వెనుక ఉన్న పూలే,అంబేద్కర్ భవనాలలో స్వీకరించనున్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు దాతల చేయూత అభినందనీయం

**హాలియా, ప్రభాతవార్త జనవరి 27:**

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని పులిమామిడి గ్రామ సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం అనుముల మండలం పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో గ్రామానికి చెందిన కందిమల్ల జానారెడ్డి 10000, రూపాయలతో లైబ్రరీ పుస్తకాల కోసం రెండు ర్యాక్ లు , మంచినీటి కోసం స్టీల్ ట్యాంక్, మరియు మాలే జానారెడ్డి 3000 రూపాయలతో ఆట వస్తువ్వు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా బ్ధీ శైలజ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నామని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకొని ప్రోత్సహించాలన్నారు. అనంతరం దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. వార్డు మెంబర్ నాగమ్మ, లక్ష్మయ్య పాఠశాల కమిటీ చైర్మన్ ధనమ్మ, ఉపాధ్యాయులు నరసింహ చారి, రవీంద్రాచారి, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, సంధ్య, ఉమారెడ్డి, వినోద తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో పారిశుధ్యం మెరుగుపరచాలి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 27, ప్రభాత వార్త :**

హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం మెరుగు పరచాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణం లోని వార్డులలో నెలకొన్న పలు రకాల సమస్యలను పరిష్కరించాలని సీనియర్ అసిస్టెంట్ రంగారావు శానిటరి ఇన్స్పెక్టర్ మేరిగ అశోక్ గార్లకు వినతి పత్రం అందజేసి అనంతరం అయన మాట్లాడు తూ హుజూర్ నగర్ మున్సిపా లిటీ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి చే యాల్సి ఉందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో సరైన టువంటి త్రాగునీరు సరఫరా సక్రమంగా లేదని వస్తున్న కొంచెం త్రాగునీరు కలుషిత మవుతున్నదని అన్నారు. వార్డులలో అన్ని రోడ్లు కూడా చెత్తాచెదారాలతో పేరుకు పోయి దుర్వాసన వెదజల్లుతూ ఉన్నా యని వివరీతంగా వార్డులలో దోమలు పెరిగి పోయాయని ఫాగింగ్ నిర్వహించాలని కోరా రు, కోతుల, వీధి కుక్కల స్వైర విహారంతో పట్టణంలోని ప్రజలు చాలా రకాల ఇబ్బందులు పడుతున్నారని



వాటి నివారణ కు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమా మహేశ్వర రావు, జిల్లా ఉపాధ్య క్షులు, ఎన్నికల కన్వీ నర్ ఆకుల భిక్షమయ్య, కో కన్వీ నర్ చిత్తలూరి సోమయ్య, నాయకులు మేళ్లచెరువు లక్ష్మణ్, కంటు నాగరాజు, బలవంత్ సింగ్, పోతురాజు విజయ్, పులి నర సింహారావు ములకలపల్లి ఉపేందర్, రఘు వీర్, హరీష్ తదితర కార్యకర్త లు పాల్గొన్నారు

# మహాశివరాత్రి జాతరను విజయవంతం చేయాలి

**మేళ్ళచెరువు జనవరి 27 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణములో మంగళవారం జరిగిన మహాశివరాత్రి జాతర ఏర్పాట్ల ఉత్సవ కమిటీ సమావేశములో చైర్మన్ వెండి లచ్చయ్య మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భముగా 5రోజులపాటు నిర్వహించు శివపార్వతుల కళ్యాణ మహోత్సవముల, బ్రహ్మోత్సవముల తిరునాళ్ళ జాతరను విజయవంతం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలనికోరారు. ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఎద్దుల పందెములు, కబడ్డీ, వివిధ ఆటలపోటీలు, లైటింగ్ ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లగురించి జాతరలో పాల్గొనే లక్షలాదిమంది భక్తులకు కనీస సౌకర్యాల గురించి సుధీర్ఘముగా చర్చించారు. ఈ సమావేశములో కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయశర్మ, సాయిమహేష్ శర్మ, వరగాని నాగరాజు, బీసం రామ సైదులు, కందుల రాజారాం, ముడెం శ్రీనివాసరెడ్డి, బారెడ్డి వెంకటరెడ్డి, ముడెం అంజిరెడ్డి, బేతా రవీంద్ర రెడ్డి, బుస్సా రామారావు, వేముల వెంకటనారాయణ, సంగెపు రామక్రిష్ణ, చినపంగు దేవమణి, ముక్కా యలమంద, బాణోతు లక్ష్మా, కూర్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు తిరునాళ్ళ జాతర కమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు, ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన

**నేరేడుచర్ల జనవరి 28 ప్రభాతవార్త**



నేరేడుచర్ల లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవా అధికార సంస్థ హుజూర్ నగర్ ఆధ్వర్యంలో 100 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. విముక్తి భారత్ అమలు, నిరోధక చట్టం 2006 ప్రకారం వివాహానికి కనీస వయసు తో పాటు ఆరోగ్యం , విద్య బాల్య వివాహాల నివారణలో సమాజంలోని ప్రజలు తల్లిదండ్రుల పాత్ర గురించి పి.ఎల్.వి పి. కలమ్మ అవగాహన కల్పించి కరపత్రాలు అందించి విద్యా ర్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు మాతంగి సైదులు, రాయిరాల శౌరి ,ఎడవల్లి జానయ్య, కట్టా శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నేడు నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టాలెంట్ టెస్ట్

**నేరేడుచర్ల జనవరి 27 ప్రభాతవార్త**

నేరేడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 28న పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఇన్ చార్జి ప్రిన్సిపల్ పి వెంకటరమణ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిధిలోని నేరేడుచర్ల ,గరిడేపల్లి , పాలకీడు మండలాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల లో విద్యనభ్యసించే పదవ తరగతి విద్యార్థులకు ఉదయం 10:30 గంటలకు కళాశాలలో పదవతరగతి అన్ని సబ్జెక్టుల కలిపి 40 మార్కులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మూడు మండలాలకు కలిపి మొదటి బహుమతి 2016 /రెండవ బహుమతి 1016/ మూడవ బహుమతిగా 516 /ఇవ్వనున్నట్లు తెలిపారు ప్రతి పాఠశాల స్థాయిలో మొదటి ,రెండవబహుమతులకు మెమొంటోలు అందజేస్తామన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు 20వేలు నగదు బహుమతులు


**మేళ్ళచెరువు జనవరి 27 ప్రభాతవార్త:**



మండలములోని కందిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పత్తిపాటి బాలిరెడ్డి (పి.బి.ఆర్.) ట్రస్టువారు 10వ తరగతి 2025 పరీక్షలలో అధిక మార్కులు, ఉత్తమ ఫలితాలు పొంది. మొదటి మూడు స్థానాలను సాధించిన షేక్ ఆసియా, ముళ్ళగిరి శ్రావణి, మిట్టకోలు నందిని లకు పత్తిపాటి బాలిరెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు స్టాలిన్రెడ్డి 20వేల రూపాయల నగదు బహుమతు లను, మెమెంటోలను అందచేసారు. ప్రతిసంవత్సరం 10వ తరగతి పరీక్షలలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఇదేవిధముగా నగదు బహుమతులను అందచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ గాయం త్రివేణిగోపిరెడ్డి, పత్తిపాటి మంగమ్మ, ప్రధానోపాధ్యాయులు అనిల్కుమార్, జాఫర్తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ చాలిసా పారాయణములు

**మేళ్ళచెరువు జనవరి 27 ప్రభాతవార్త:** స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదాభూనీలసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయములో, శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం సందర్భముగా హనుమాన్చాలిసా పారాయణములు, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో శెట్టి రాజకుమార్, సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహన కృష్ణ మా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

# సిఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన సర్పంచ్ బుజ్జి మోతిలాల్

**పాలకవీడు జనవరి 27, ప్రభాతవార్త**



గిరిజనుల, పేదల పాలిట ఆత్మబంధువు మంత్రి ఉత్తమ్ అని పాలకవీడు మండల మాజీ జెడ్పిటిసి బెట్టే తండా సర్పంచ్ మాలోతు బుజ్జి మోతిలాల్ అన్నారు. రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. పాలకవీడు మండలం బెట్టేతండా గ్రామానికి చెందిన మాలోతు సుధీర్ కు రూ 60 వేలు మంజూరి కాగా చెక్కును పంపిణీ చేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికే కాకుండా ఎవరికి ఏ చిన్న కష్టం వచ్చినా నేనున్నానంటూ మంత్రి ఉత్తమ్ సహాయ సహకారాలు అందిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహేష్, శివ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ వ్యవసాయ అధికారి జావేద్ కు సన్మానం

**నేరేడుచర్ల జనవరి 27 ప్రభాతవార్త**



ఉత్తమ వ్యవసాయ అధికారిగా ఎంపికై గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా కలెక్టర్ చె ప్రశంసాపత్రాలు అందుకున్న నేరేడుచర్ల వ్యవసాయ అధికారి జావీద్ న్ శాలువాతో ఘనంగాసన్మానించారు ,ఈ సందర్భంగా హుజూర్ నగర్ నియోజకవర్గ బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూవిధుల పట్ల అంకితభావానికి నిదర్శనమనే ఈ అవార్డ్ అని జావీద్ జిల్లా ఉత్తమ అగ్రికల్చర్ ఆఫీసర్ గా కలెక్టర్ నుండి అవార్డు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో పర్టిలైజర్స్ షాప్ యాజమాన్యం కోటేశ్వరరావు , తకెళ్ళ నాగార్జున అరే శ్రీకాంత్ అమరావరపు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సి పి ఆర్ పై అవగాహన

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 27, ప్రభాతవార్త :**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ల ఆధ్వర్యంలో నిర్వ హిస్తు న్న శీతాకాలం ప్రత్యేక శిబిరం మాధవ రాయుని గూడెం,మర్రి గూడెం లో మంగళవారం 108 సిబ్బంది పాల్గొని అకస్మాత్తుగా గుండెపోటు వచ్చిన వ్యక్తికి సిపిఆర్ చేసి ఎలా రక్షించవచ్చో వివిధ వాలంటీర్లకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. రామారావు, ప్రోగ్రాం అధికారులు బాలరాజు, నాగార్జున , వైస్ ప్రిన్సిపల్ సునంద, 108 సిబ్బంది తీ. రవి కుమార్, నరహరి, మహేష్ రెడ్డి, డా.నగేష్, లక్ష్మీనారాయణ, నాగార్జు న కళాశాల అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## దత్తాయపల్లిలో పులి పులి పంజా

**తుర్కపల్లి, జనవరి 27 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో శ్రీశైలం కు చెందిన రెండు ఆవులు నిన్న దత్తాయి పల్లి కంచెలు పొడి దాడి చేసిన సమయంలో తప్పించుకొని పోయిన రెండు ఆవులను పులి చంపి తిన్న ఆనవాళ్ల కాన్వాలు రిజర్వ్ ఫారెస్ట్ నుంచి వచ్చిన ఎనిమల్ రాకర్స్ సిస్టం గుర్తించారు. మంగళవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని ఫారెస్ట్ ప్రాంతంలో గ్రామ సర్పంచ్ జేరిపోతుల కర్ణాకర్ ,మండల తహసిల్దార్ జలజ కుమారి, ఆధ్వర్యంలో సి ఎఫ్ ఓ రాంబాబు, డిఎఫ్ఓ సురేందర్ రెడ్డిలు సంఘటన స్థలాన్ని పరిశీలించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాప్ కెమెరాకు పులిచిక్కిందని అన్నారు 300 కేజీల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నట్టు తెలిపారు పులిని గుర్తించే పనిలో ఎనామల్ ట్రాకర్స్ టీం 24 గంటలు పని చేస్తుందని అన్నారు .కన్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి వచ్చిన టీం ప్రత్యేక పరిశీలనలో ఉన్నారని అన్నారు. రెండు పులులు ఉన్నాయా ఒకటి అనే అనుమానం అర్థం కావడం లేదని అన్నారు. ఇటు రాళ్ల జనగాం అనంతరం తిమ్మాపురం వెంటనే దత్తాయపల్లి ఎటాక్ రెండు పులులు ఉన్నాయా అనే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. భయం గుప్పెట్లో జనం ఉన్నారని మూగజీవులను చంపితింటున్న పుల్లలను అరికట్టాలని, ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఆవులను కోల్పోయి రోదిస్తున్న రైతు కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని అన్నారు. అటవీ శాఖ అధికారులు పులి దాడి నుండి త్వరగా తప్పించాలని కోరుకుంటున్నారని అందుకు ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రజలు ఆ ప్రమాదంగా ఉండాలని ప్రభుత్వపరంగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పశువులను బావి వద్ద కాకుండా ఇంటి వద్దనే కట్టి వేసుకోవాలని తగు సూచనలు సలహాలు చేస్తున్నట్లు ప్రజలు కూడా సహకరించాలని కోరారు

## విద్యార్థులకు బహుమతులు అందజేత



**మోటకొండూర్, జనవరి 27, ప్రభాతవార్త:**

గణతంత్ర దినోత్స వం సందర్భంగా టాస్కా రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు మోటకొండూర్ మండల టాస్క కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విశ్వశాంతి ఉన్నత పాఠశాల 8,9,10 తరగతుల విద్యార్థులకు "తల్లిదండ్రుల పోషణ బాధ్యత ఎవరిది" అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహిం చారు. వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ,తృతీయ,బహుమ తులను మంగళవారం అందజేశారు ఈ కార్యక్రమంలో టాస్క గౌరవాధ్యక్షులు బొబ్బల శ్రీనివాస్ రెడ్డి, టాస్కా మండల ఉపాధ్యక్షులు కొంతం అంజిరెడ్డి, ఉపాధ్యా యులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సింగిరెడ్డి వినోద్ రెడ్డి,విజయలక్ష్మి,భాగ్యశ్రీ, విశ్వరూపం,శ్రవణ్ కుమార్,మల్లేష్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సాయం చేసిన గౌటె లక్ష్మణ్

**రాజాపేట, జనవరి 27 ప్రభాతవా**

ఇటీవల మరణించిన రాజపేట అంబేద్కర్ నగర్ లో శ్రీరాముల ఎల్లమ్మ కుటుంబానికి గౌటె ఫౌండేషన్ అధినేత గౌటే లక్ష్మణ్ 50 కిలో బియ్యం ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఎర్ర గోకుల కృష్ణ, చింతల కోటయ్య, కొత్త కనకయ్య, కూతురు లింగం, శ్రీరాములు మల్లేశం, మల్యాల భరత్, పీర్లపల్లి భానుచందర్, గౌడ నాగరాజు, గుర్రం శ్రవణ్ కుమార్, రేగు రాములు, గౌటే అరుణ్, గౌటే ప్రశాంత్, కోయ కనకయ్య, భాస్కర్, గౌటే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు పంపిణీ



**రాజాపేట, జనవరి 27, ప్రభాతవా**

గ్రణతంత్ర దినోత్సవ సందర్భంగా రాజాపేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వయోవృద్ధుల పోషణ బాధ్యత ఎవరిది ఖిఖి అను అంశం పై నిర్వహించిన వ్యాస రచన పోటీలో గెలు పొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు. మొదటి బహుమతి రిషిత 10 వ తరగతి, ద్వితీయ శేరిష్మా, 8 తరగతి, తృతీయ స్నేహిత 10 తరగతి గెలుచు కున్నారు. ఈ కార్యక్రమం లో రాజాపేట గ్రామ సర్పంచ్ కోయ మధు, ఉప సర్పంచ్ నమిలే కేదారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తడక రాజు, మాజీ ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దాచపల్లి రాజు టాస్క మండల శాఖ అధ్యక్షులు బల్ల దామోదర్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సేవకునిగా వస్తున్నాను.. దీవించండి : సంపత్

**ఆలేరు, జనవరి 27,ప్రభాతవార్త :**



తాను నాయకుడిగా కాకుండా ప్రజల సేవకునిగా మీ ముందుకు వస్తున్నానని, ఆశీర్వదించి ఆదరించాలని బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి, సంఘమిత్ర సేవా సంస్థ చైర్మన్ బోట్ల సంపత్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంఘమిత్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆలేరు మున్సి పల్ కేంద్రంలో గతంలో విద్య, ఉపాధి, వైద్యం లక్ష్యంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో కుట్టు మిషన్ల పంపిణీ చేయడం,"ఉపాధి" అనే పేరుతో ట్యూషన్ కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. కరోనా మహమ్మారి కష్టకాలంలో కరోనా బాధితులకు నిత్యవసర సరుకులు, శానిటైజర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి ఆక్సి జన్ మీటర్లు అందజేయడంతో పాటు, మున్సిపాలిటీ ఆరో వార్డు బహదూర్‌పేటలో, 10వ వార్డు ఎస్సీ కాలనీలో విద్యార్థులకు బెంచీలు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎనిమిదో వార్డులో బీజేపీ పార్టీకి ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో కౌన్సిలర్‌గా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో భగవద్గీత విలువల పరీక్ష.....

**.రాజాపేట, జనవరి 27, ప్రభాతవా**

బేగంపేట గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం హరే రామ హరే కృష్ణ భక్త బృందం అధ్యక్షులు చెడదీపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే లక్ష్యంతో ఒక విశేష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇస్కాన్ అబిడ్స్ నుండి సరిత మాతాజీ, సుభాషిణి హాజరై విద్యార్థులకు భగవద్గీత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఇస్కాన్ వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం చేపట్టిన భగవద్గీత గ్రంథం ఆధారిత వాల్యూ ఎడ్యుకేషన్ ఓపెన్ బుక్ ఎగ్జామినేషన్ను నిర్వహించనున్న సందర్భంగా, బేగంపేట గ్రామంలోని ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థులతో పాటు రాజపేట ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు భగవద్గీత గ్రంథాలను అందజేశారు. ఈ ఓపెన్ బుక్ ఎగ్జామ్‌ను జనవరి 30వ తేదీ లోపు హైదరాబాద్‌లోని ఇస్కాన్ అబిడ్స్ కార్యాలయానికి పంపించవలసి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. భగవద్గీతను చదువుతూ సమాధానాలు రాయే విధానంలో నిర్వహించే ఈ పరీక్షపై విద్యార్థులు విశేష ఆసక్తి చూపారని వారు పేర్కొన్నారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లాకు ఒక పాఠశాల నుండి ఎంపికైన విద్యార్థులకు ఎలక్ట్రిక్ సైకిళ్లు బహుమతిగా అందించనున్నట్లు తెలిపారు. అలాగే, ఈ ఎగ్జామ్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి వాల్యూ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ అందించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, చిన్న వయసు నుంచే



భగవద్గీత బోధనలు విద్యార్థుల జీవితాల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భౌతిక విద్యతో పాటు విలువాధారిత ఆధ్యాత్మిక విద్య కూడా అవసరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దల ప్రశంసలు అందుకుంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి విలువాధారిత కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.




## అనాథ పిల్లలకు ఆర్థిక సాయం

**రాజాపేట, జనవరి 27 ప్రభాతవార్త**

రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి ఆనుకొని ఉన్న యాదగిరిగుట్ట మండలం చిన్నగౌరయిపల్లి గ్రామానికి చెందిన గుజ్జ సంకీర్తన, గుజ్జ వర్షినిలు ఇటీవల కాలంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిపోగా వారికి రఘునాథపురం టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసారు. కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటామని రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, వార్డు మెంబర్లు తుంగ అక్షయ్, తుంగ సతీష్, మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధిరాములు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల అశోక్, బింగి బాలరాజు, భోగరాజు, కటకం చిన్న వెంకటేష్, పొట్టబత్తిని మల్లికార్జున్, బింగి పాండు, గంజి పాండు, బత్తిని పరుశరాములు , బత్తెం సిద్ధిరాములు, యువజన నాయకులు బత్తెం నాగరాజు, మార్కశివ, సంగిశెట్టి అనిల్, కట్కం పృధ్వీరాజ్, గొౖరెంకల అనిల్, మార్క కరుణాకర్, బత్తిని లక్ష్మణ్ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నరేష్ సాయం

**రాజాపేట, జనవరి 27, ప్రభాతవార్త:**

రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన వెంకటాపురం ఎల్లయ్య మృతిచెందగా మంగళవారం గ్రామ సర్పంచి, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రంగ నరేష్ గౌడ్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి పరామర్శించారు. ఈయన వెంట వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, రంగ వీరస్వామి తదితరులున్నారు.

## భక్త బృందాన్ని సత్కరించిన అర్చక స్వాములు



**రాజాపేట, జనవరి 27, ప్రభాతవార్త :**

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ చే జై శ్రీమన్నారాయణ భక్త బృందానికి ఘన సత్కారం లభించింది. ఆలయంలో ప్రతి శనివారం లలిత సహస్ర పారాయణం, శ్రీ వెంకటేశ్వర స్వామి గోవింద నామాలు, హనుమాన్ చాలీసా, సహస్ర పారాయణాలు చేయడంతో పాటు, ప్రతి పౌర్ణమి తిథిలో భక్తురాలి నివాసగృహంలో సామూహిక పారాయణం, మండలంలోని పట్టణంలోని పలు దేవాలయాల్లో, విశేష కార్యక్రమాల సమయంలో పారాయణం చేస్తూ చిన్నారులలో భక్తి భావం పెంపొందిస్తూ, ఆధ్యాత్మిక నెలవుగా రాజపేటను తీర్చిదిద్దేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న సందర్భంగా చలివేదుల రామకృష్ణ ప్రసాద శర్మ చేనేత శాలువాలతో, లలిత సహస్ర పారాయణం ప్రత్యేక పుస్తకాలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ మాట్లాడుతూ కార్యక్రమం ఇలాగే కొనసాగాలని కోరారు.

## కాల్వపల్లి గ్రామానికి వస్తాను : ఎస్పీ ఆకాంక్ష యాదవ్

**రాజాపేట, జనవరి 27 ప్రభాతవా**

ఇంజ నరసయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో కాల్వపల్లి లో ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు చైర్మన్ ఇంజన్ నరేష్ ఎస్పీ ఆకాంక్ష యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా ఇంజ నరేష్ ని అభినందిస్తూ త్వరలో కాల్వపల్లి గ్రామానికి వస్తానని తెలిపారు. మంగళవారం ఆయన భువనగిరిలో ఎస్పీని కలిసిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు మెండు రత్నమాల సత్తిరెడ్డి, రంగ నరేష్, రాంజీ ,నరేష్, కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షులు మెండు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**.తిరుమలగిరి జనవరి 27 ప్రభాతవార్త.**

ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి తెచ్చిన వి. బి.జీ రామ్ జీ చట్టాన్ని రద్దుచేసి, 2005 ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలిని తిరుమలగిరి మండలం ఎంపీడీఓ కార్యాలయం లో నిది కి వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా నాయకులు పోలేబోయిన కిరణ్ మాట్లాడుతూ 2005 సంవత్సరంలో పార్లమెంటులో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి 2006 ఫిబ్రవరి 2 నుండి దేశంలో అమలు జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో వికాసిత్ భారత్ జి రామ్ జి చట్టాన్ని కేంద్రం ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. మహత్మ గాంధీ పేరు తొలగించి జీ రామ్ జీ పేరుని చేర్చడం కేవలం పేరు మార్పు మాత్రమే కాదు ఉపాధి హామీ చట్టంలోని ముఖ్యమైన విషయాలన్నిటిని మార్చి రద్దు చేసింది. గ్రామీణ అభివృద్ధి ఉపాధి కల్పన ప్రధానంగా రాష్ట్రాల పరిధిలోని చట్టాల ద్వారా రాష్ట్రాల హక్కులపై దాడి చేస్తుంది. జీ రామ్ జీ చట్టం నోబుల్ గ్రహీత జోసెఫ్ ఇ స్టిగ్లిట్జ్ ప్రో దామ్ స్ పేకేట్టి తదితర అంతర్జాతీయ ఆర్థికవేతలు డిసెంబర్



19న మోడీకి లేఖ రాస్తూ ఉపాధి హామీ చట్టం రద్దు చారిత్రక తప్పేదామని రద్దును ఉపసంహారించుకోని ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో జీ రామ్ జీ చట్టం రద్దు చేయాలని కోరుతూ తీర్మానం చేసింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీ రామ్ జీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి ఉపాది హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతున్నాం. ప్రజలపై విద్యుత్ చార్జీలు పెంచి, కార్పొరేట్ దోపిడీకి గేట్లు తెరిచే విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలి.నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్జి పరుశరామ్, గద్దగూటి గణేష్, జక్కుల సుధాకర్, మహేష్, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ హెల్ప్ సంస్థతో విద్య, ఉపాధి నైపుణ్యాలు

**జాజిరెడ్డిగూడెం, జనవరి 27 (ప్రభాత వార్త):**

అర్వపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిగ్ హెల్ప్ సంస్థ అధినేత షేక్ చాంద్ పాష ఆర్థిక సహకారంతో మంగళవారం స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ప్రధానోపాధ్యాయురాలు ఎ. శ్రీదేవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ అశోక్ మాట్లాడుతూ, బిగ్ హెల్ప్ సంస్థ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అందిస్తున్న సేవలు అభినందనీయమని, రోజువారీ జీవితంలో ఉపయోగపడేలా నైపుణ్యాధారిత శిక్షణ ఇవ్వాలని సూచించారు. సర్పంచ్ విద్యాసాగర్ మాట్లాడుతూ, బిగ్ హెల్ప్ సంస్థ లక్ష రూపాయల వ్యయంతో అందించిన కుట్టు మిషన్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరంతరం విద్య, క్రీడలు, ఉపాధి నైపుణ్యాల



అభివృద్ధికి కృషి చేస్తున్న పీడీ మరియు బిగ్ హెల్ప్ సంస్థ ఉభయ రాష్ట్రాల కార్యదర్శి పి. మల్లేష్‌ను డీఈఓ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడి శ్రీను ముదిరాజ్, ఏఏపి చైర్మన్ మేకల సునీత రాంబాబు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు మధుకర్, విమల, ప్రసన్న, స్వర్ణలత, రమేష్, శ్రీరాములు, శోభారాణి, పుష్పవతి, అంజలి, నాగన్న, వీరన్న, సునందతో పాటు ముఖ్య నాయకులు కొప్పోజు వెంకన్న, భైరబోయిన వేణుగోపాల్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల యాది లో పదవ తరగతి విద్యార్థులకు చేయూత

**.నూతనకల్.. జనవరి 27 ప్రభాతవార్త..**

మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలోని కట్ట భద్రమ్మ రాజిరెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన పాల్వాయి అబ్బమ్మ,మల్లయ్య ల కుమారులు పాల్వాయి వెంకన్న, శ్రీనివాస్,బుచ్చిరాములు లు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధన కోసం ఉపయోగపడే స్టడీ మెటీరియల్స్,పరీక్షల సామాగ్రీని మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులకు అందజేసిన స్టడీ మెటీరియల్ పరీక్షలకు ఎంతగానో ఉపయుక్తమవుతుందని,ఎక్కువ మార్కుల సాధనకు ఉపయోగపడతాయని అన్నారు. సర్పంచ్ జయ కుమార్,దాత పాల్వాయి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి



పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, కృషి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు.సీనియర్ ఉపాధ్యాయుడు షాబుద్దీన్ మాట్లాడుతూ పేద పిల్లలకు చేయూతనివ్వడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సైదులు గౌడ్, చంద్రారెడ్డి,గ్రామ యువజన సంఘాల అధ్యక్షులు పరుశురాం, పవన్ రెడ్డి,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపీడీఓ ఝాన్సీకి ఘన సన్మానం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 27 (ప్రభాత వార్త):**



జనవరి 26 సోమవారం నాడు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఎంపీడీవోగా గౌరవ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న జాజిరెడ్డిగూడెం మండల ఎంపీడీవో కుమారి పి. ఝాన్సీని మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం జాజిరెడ్డిగూడెంలో కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. మొదటి పోస్టింగ్‌లోనే ఉత్తమ ఎంపీడీవోగా ఎంపిక కావడం ఆమె సమర్థతకు నిదర్శనమని పలువురు కొనియాడారు.

## మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

**.నూతనకల్.. జనవరి 27 ప్రభాతవార్త.**

.ఈనెల 29న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సునీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో కబడ్డీ,ఖోఖో, వాలీబాల్,అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు సీఎం క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండలంలోని యువత, పాఠశాలల విద్యార్థులు మండల స్థాయిలో జరిగే క్రీడలలో ప్రతిభ కనబరిచి నియోజకవర్గ స్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడలకు ఎంపిక కావాలని కోరారు.క్రీడాకారులు సీఎం కప్ పోర్టల్ లో రిజిస్టర్ ను పొంది వ్యాయామ ఉపాధ్యాయులు నాగేందర్, కల్పన,సమత లకు రిపోర్ట్ చేయాలని కోరారు.

## మొదలైన మున్సిపల్ ఎన్నికలు

**తిరుమలగిరి, జనవరి 27 ప్రభాతవార్త.**


తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికలు మొదలయ్యాయి ఈనెల 27న నోటిఫికేషన్ విడుదల కాగా నేటి అనగా 28 నుండి నామినేషన్ ప్రక్రియ మొదలవుతుంది 30 న ముగుస్తుంది ఈనెల 11న ఎలక్షన్లు నిర్వహిస్తారు తిరుమలగిరి మునిసిపాలిటి మొత్తం 15 వార్డులకు గాను ఓటర్లు 15455. వీరిలో పురుషులు 7638 మహిళలు 781 7 వారి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు ఓటర్లు వార్డుల వారీగా పురుషులు.మహిళలు మరియు అధికారులు ఏర్పాటు చేశారు ఒకటో వార్డులో పురుషులు.557 మహిళలు 535 మొత్తం 1092. రెండవ వార్డ్ లో పురుషులు.442 మహిళలు 482. మొత్తం.924. మూడో వార్డులో పురుషులు 593.మహిళలు 629. మొత్తం 1222 నాలుగో వార్డ్ లో. పురుషులు. 543. మహిళలు.560. మొత్తం.1103. ఐదో వార్డులో పురుషులు.674. మహిళలు.655 మొత్తం .1329.ఆరో వార్డులో పురుషులు.498. మహిళలు.531. మొత్తం.1029 ఏడో వార్డులో పురుషులు.585. మహిళలు.565. మొత్తం.1150. ఎనిమిదో వార్డులో పురుషులు.493. మహిళలు.488. మొత్తం.981. తొమ్మిదో వార్డులో పురుషులు.557. మహిళలు.536. మొత్తం.1093. పదో వార్డులో పురుషులు.459. మహిళలు.482. మొత్తం.941. 11వ వార్డులో పురుషులు.492. మహిళలు.497. మొత్తం.989. 12 వార్డులో పురుషులు.454. మహిళలు.528. మొత్తం.982. 13 వ వార్డులో పురుషులు.470. మహిళలు.490. మొత్తం.960. 14 వ వార్డులో పురుషులు.434. మహిళలు.418. మొత్తం.852 15వ వార్డులో పురుషులు.387. మహిళలు.421. మొత్తం.808 వార్డుల వారీగా తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలు సంబంధించి వార్డుల వారీగా ఓటు హక్కును ఫిబ్రవరి 11న వినియోగించుకోనున్నారు.

# సూర్యాపేట వార్త



## తిరుమలగిరి లో కార్గో సేవలు ప్రారంభించిన డి ఎం

**తిరుమలగిరి జనవరి 27 ప్రభావతవార్త**



తిరుమలగిరి మండల కేంద్రంలో టీజీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో సూర్యాపేట డిఎం ఈ. ఎండి జానీ పాషా ఆధ్వర్యంలో మంగళవారం నాడు కార్గో సర్వీస్ ను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చెందిందని ఈ ప్రాంత ప్రజలు టీజీఎస్ ఆర్టీసీ కార్గో సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు ప్రైవేటు సేవల కన్నా ఆర్టీసీ సేవలు త్వరగా డెలివరీ ఇస్తామని దీనికి రెస్పాండ్ కూడా ఉంటుందని చెప్పారు . ఈ కార్యక్రమం లో వి గణేష్, బి.నాగరాజు, ఏ శ్రీనివాస్,అమనగంటి సైదులు, వెంకటేష్,పవన్, మహేష్, యాకన్న,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లి జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**జాజిరెడ్డిగూడెం, జనవరి 27 (ప్రభాత వార్త):**

అర్వపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, అధికారులు, ముఖ్యమంత్రి, మంత్రుల పాత్రల్లోకి మారి తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ, ఒకరోజు అధికారుల పాత్రను పోషించడమే ఎంతో బాధ్యతతో కూడిన పని అని, ఈ విధులను నిర్వహించడానికి ముందుగా సాధన చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ అనుభవం ద్వారా నాయకత్వ లక్షణాలు, నిర్ణయ సామర్థ్యం, సమయ నిర్వహణ, బాధ్యతాభావం పెరిగాయని, ఉపాధ్యాయులు మరియు అధికారులు చేసే పనుల విలువను మరింతగా అర్థం చేసుకున్నామని పేర్కొన్నారు. స్వపరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించడంలో ఎంతో దోహదపడిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఫిజికల్ డైరెక్టర్ మల్లేశం, ఉపాధ్యాయులు మధుకర్, విమల, ప్రసన్న, స్వర్ణలత, రమేష్, శ్రీరాములు, నాగన్న, వీరన్న, సునంద పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి..

**నూతనకల్.. జనవరి 27 ప్రభాతవార్త.**

.గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ తెలిపారు.మంగళవారం నూతనకల్ స్మశాన వాటిక లోని గదులకు సుమారు 20 వేల రూపాయలు వెచ్చించి డోర్లను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సురేందర్,గోవర్ధన్ గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ

**చౌటుప్పల్, జనవరి 27 ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని చౌటుప్పల్ రామాలయం టెంపుల్ అధ్యక్షులు బొబ్బిలి మురళి అన్నారు. ట్రాఫిక్ భద్రత వారోత్సవాల్లో భాగంగా ద్విచక్ర వాహన దారులకు చౌటుప్పల్ లైన్స్ క్లబ్ సేవ ఆధ్వర్యంలో బొబ్బిళ్ల మురళి ఆర్థిక సహకారంతో సమకూర్చిన హెల్మెట్లను మంగళవారం ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ మోహన్ చేతుల మీదుగా మురళి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపైకి వచ్చిన ప్రతి ద్విచక్ర వాహనదారుడు విధిగా హెల్మెట్లు ధరించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. ఈ సందర్భంగా హెల్మెట్ సమకూర్చిన బొబ్బిళ్ల మురళి ని లైన్స్ క్లబ్



ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తిరందాస్ జగన్నాథం, ప్రధాన కార్యదర్శి అతహర్ పాషా, డీసీ మెంబర్ గోషిక కరుణాకర్, ఉప్పు ఆంజనేయులు, కాసుల వెంకటేశం, వనం రాజు, సులూరు సత్యనారాయణ, చింతల ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ సైదిరెడ్డి, ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్ తో పాటు ట్రాఫిక్ పోలీసులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేయాలంటే.. పన్ను బకాయిలు చెల్లించాల్సిందే!

**చిట్యాల రూరల్, జనవరి 27, ప్రభాతవార్త**

:పురపాలక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ముందుగా ఆస్తి పన్ను బకాయిలు చెల్లిస్తేనే నామినేషన్ వేయడానికి అవకాశం కల్పిస్తారు. ఏటా సాధారణ ప్రజలు గడువులోగా పన్నులు చెల్లిస్తారు. రాజకీయ నాయకులు, బడా వ్యాపారులు మాత్రం చాలామంది ఆస్తి పన్ను చెల్లింపులో నిరక్ష్యల్లి చేస్తారు. మార్చి 31 ఆర్థిక సంవత్సరం ముగింపునకు ముందు మున్సిపల్ బిల్ కలెక్టర్లు ఆస్తి పన్నుల వసూళ్లకు కోసం వెళ్లినా కాలయాపన చేస్తారు

. వడ్డీ పడుతున్నా పట్టించుకోరేంటి ?

ఆస్తి పన్ను బకాయిలపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి వడ్డీ పడుతున్నా పట్టించుకోవడంలేదు. ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ముందుగా ఆయా పురపాలక సంఘాల్లో ఆస్తి పన్నులు, నల్లా బిల్లు బకాయిలు చెల్లించి నోడ్యూ సర్టిఫికెట్ తీసుకుంటేనే నామినేషన్ వేసే అవకాశం ఉంది. పన్నులకు ఎగనామం పెట్టే కొందరు రాజకీయ నాయకులు ఇప్పుడు పన్నులు చెల్లించడానికి మున్సిపల్ కార్యాలయాల బాట పడుతున్నారు. చిట్యాల మండల పురపాలక సంఘంలో గల 12 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఒక్కొక్క వార్డుకు సగటున ఐదు మంది రాజకీయ పార్టీల నాయకులు, స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేసినా 60 మంది అయ్యే అవకాశం ఉంది.

## ప్రభుత్వ పాఠశాలను మరింత బలోపేతం చేయాలి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 27 ప్రభాతవార్త**

పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పుట్టపాక సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ అన్నారు. మండలంలోని పుట్టపాక జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన గజం నర్మదా నరేందర్ దంపతులు 210 మంది విద్యార్థులకు సుమారు 60 వేల విలువచేసే స్కూల్ బ్యాగులను సమకూర్చగా సర్పంచ్ అనిత సత్యనారాయణ ఎంఈఓ గోలి శ్రీనివాస్, జనగాం, నారాయణ పురం కాంప్లెక్స్ హెచ్ఎంలు కే ఉదయ్, రమాదేవి ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత



విద్యను అభ్యసించాలని కోరారు. పాఠశాల భవనానికి కస్తూరి ఫౌండేషన్, గ్రామానికి చెందిన మర్రి మహేందర్ రెడ్డిల సహకారంతో పెయింటింగ్ వేయించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎంసీ మల్లయ్య, ఉపాధ్యాయులు బి విమల, సిహెచ్ హేమలత, అంతటి శ్రీనివాసులు, సునీత తదితరులు పాల్గొన్నారు.

## 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**సూర్యాపేట టౌన్, జనవరి 27, ప్రభాతవార్త:**



దేశంలో ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషిస్తున్న కార్మిక వర్గాన్ని విస్మరించి కార్పొరేట్లకు, పెట్టుబడుదారులకు మోడీ ప్రభుత్వం ఊడిగం చేసి విధి విధానాలను రూపకల్పన చేస్తున్నారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ఏ.బాల కృష్ణ, ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐటీయూసీ జిల్లా గౌరవ సలహాదారులు అశోక్ కుమార్, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య లు అన్నారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలంటూ స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమ్మెను జయప్రదం చేయుటకు నియోజకవర్గాల వారీగా డివిజన్ సదస్సులు జరపాలని, అనంతరం ఫిబ్రవరి 6న జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు నిర్ణయించారు.ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా కుదించి యూనియన్ పెట్టుకునే హక్కును, సమ్మె చేసే హక్కును, సమస్యలపై పోరాటం చేసే హక్కుల ను నిరాకరిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న నరేంద్ర మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా జరిగే సమ్మెలో కార్మికులందరు పాల్గొనాలని జిల్లా సమావేశంలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కోడులలో పొందుపరిచిన అంశాలు కార్మిక వర్గానికి తీవ్రమైన వ్యతిరేకంగా ఉన్నాయని, యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో పర్మినెంట్ ఉద్యోగాలకు ఎగనామం పెట్టారని విమర్శించారు. కంపెనీ యాజమాన్యాలు మౌలిక సదుపాయాలు కల్పించాలన్న, కంపెనీని మూసివేయాలన్నా ప్రభుత్వం వద్ద పర్మిషన్లు తీసుకోవాల్సిన అవసరం లేదనే నిబంధనలు కార్మిక వర్గానికి ద్రోహం చేసే విధంగా ఉన్నాయన్నారు.

## బ్యాంక్ ఉద్యోగులకు 5 రోజుల పని దినాలను కల్పించాలి

**సూర్యాపేట టౌన్, జనవరి 27, ప్రభాతవార్త:**

ప్రభుత్వ రంగ బ్యాంకులకు వారం లో 5 రోజుల పని నీ మాత్రమే కల్పించాలని ఎస్.బి. ఐ ఉద్యోగస్తుల జిల్లా అధ్యక్షులు ఐతగాని మహేష్ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బ్యాంకు ఉద్యోగస్తులు బైక్ ర్యాలీ నిర్వహించి సమ్మె చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారంలో ప్రతి శనివారం సెలవు ప్రకటించాలని బ్యాంకు ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ నీ డిమాండ్ చేశారు. పది సంవత్సరాల క్రితం బ్యాంకు మేనేజ్ మెంట్ అంగీకరించడం జరిగిందని ,కానీ రెండు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం అంగీకరించినా నేటికి అమలు చేయడం లేదని అన్నారు. బ్యాంక్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. అన్ని బ్యాంకుల యూనియన్ల సంయుక్త ఆధ్వర్యంలో సమ్మెను నిర్వహించామని తెలిపారు.నెలలో 2 శనివారాలు మాత్రమే ప్రస్తుతం సెలవులు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోబ్యాంక్ ఆఫీసర్ ల అసోసియేషన్ సెక్రటరీ సిహెచ్. భాస్కర్, యూనియన్ బ్యాంక్ సెక్రటరీ నరేష్, కెనరా బ్యాంక్ సెక్రటరీ సట్టు రామకృష్ణ తో పాటు వివిధ బ్యాంకు ల లో పని చేస్తున్న ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ వార్త



## కర్ల రాజేష్ మృతికి కారకులైన పోలీసులకు శిక్ష పడాలి

**తిరుమలగిరి జనవరి 27 ప్రభాతవార్త .**



కర్ల రాజేష్ లాకప్ డెత్ ప్రధాన కారకులైన నాటి చిలుకూరు ఎస్. ఐ సురేష్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేసి సర్వీసు నుంచి తొలగించి, కేసులు బాధ్యులైన ప్రతి ఒక్కరి పైన హత్య కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ ఉద్యమిస్తుందని అందరు కలిసి పోరాడితే పోలీసులకు శిక్ష తప్పదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కందుకూరి సోమన్న అధ్యక్షతన అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ కర్ల రాజేష్ అనే యువకుడి పై తప్పుడు కేసు బనాయించి చిత్రహింసలకు గురిచేసి లాక్ అప్ డెత్ కు కారకులైనా ఎస్సై సురేష్ రెడ్డిని, డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా బదిలీలు చేసి, బీసీ సామాజిక వర్గాలైన పోలీసులను సస్పెక్ట్ చేశారని ఇది కచ్చితంగా కులతత్వమేనని ఆరోపించారు. శాంతి భద్రతలకు ప్రజలను కాపాడవలసిన పోలీసులు ఏ అధికార పార్టీ వచ్చిన ఆ నాయకులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. కొందరు పోలీసులు తాము ఏం చేసినా చెల్లుతుందని, అహంకార పూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ పట్ల అన్ని ప్రధాన పార్టీలు లోని నాయకులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఫిబ్రవరి 5న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు.బీసీ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం. రజక సంఘం మండల కార్యదర్శి పులిమామిడి బిక్షం. మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు గంట సందీప్, పద్మశాలి సంఘం నాయకులు మురళి, మున్నూరుకాపు నాయకులు పసునూరి శ్రీను,వడ్డెర సంఘం మండల అధ్యక్షులు ముద్దంగుల యాదగిరి గిరిజన సంఘం మండల నాయకులు భూక్య విజయ్ నాయక్ఎమ్మార్పీఎస్ నాయకులు కందుకూరి మల్లయ్య, గద్దల అనుదీప్, కందుకూరి బాబు, బోడ సాయి,, మల్లెపాక అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

**సూర్యాపేట, జనవరి27, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీలకు, మున్సిపల్ కార్పొరేషన్ 2వ సాధారణ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీచేసిన సందర్భంగా జిల్లాలో ఎన్నికలు నియమావళి అమలు, మున్సిపాలిటీ ఎన్నికల విధుల నిర్వహణ పై జిల్లా ఎస్పీ నరసింహ పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి అమలుకు పోలీసు అధికారులకు ఎస్పీ పలు సూచనలు, సలహాలు, ఆదేశాల చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సూర్యాపేట, కోదాడ, తిరుమలగిరి, హుజూర్నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతున్నందున ఆయా పోలీసు అధికారులు అప్రమత్తంగా పని చేయాలని సూచించారు, గత ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడ్డ వారిని, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారిని ముందస్తుగా 5 లక్షలకు బైండోవర్ చేయాలి, వారిపై పూర్తి నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికలు జరుగుతున్న మున్సిపాలిటీల్లో పౌరులు నమ్మకం కలిగేలా ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాల ద్వారా పౌరులకు, ఓటర్లకు ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కల్పించాలి అన్నారు. నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ రవాణా, నిషేధిత వస్తువుల రవాణా జరగకుండా జరగకుండా చూడాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను జిల్లా పోలీసు ఎన్నికల నిర్వహణ విభాగం ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుంది.నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు పోలీసు సూచనలు పాటించాలి, ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని ఎస్పీ నరసింహ తెలిపినారు.

## కలెక్టర్ చేతుల మీదుగా సివిల్ సప్లై శాఖ మేనేజర్ హరికృష్ణకు ప్రశంస పత్రం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :



జిల్లా సివిల్ సప్లై శాఖలో సమర్థవంతమైన సేవలు అందిస్తూ విశేష ప్రతిభ కనబరిచిన మేనేజర్ హరికృష్ణను జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అభినందించారు. ప్రభుత్వ పథకాల అమలు, పౌరులకు అవసరమైన సరుకుల సరఫరాలో పారదర్శకత, సమయపాలనతో పని చేసినందుకు గాను ఆయనకు ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సివిల్ సప్లై శాఖలో హరికృష్ణ సేవలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని, ప్రజాప్రయోజన కార్యక్రమాల విజయవంతమైన అమలులో ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రశంస పత్రం అందుకున్న హరికృష్ణ మాట్లాడుతూ, ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని, ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్లై శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ కానిస్టేబుల్‌గా సైదులు గౌడ్

డిండి, జనవరి 27, ప్రభాతవార్త,



డిండి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జె.సైదులు గౌడ్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నల్గొండ కలెక్టర్ బడుగుల చంద్రశేఖర్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ సిబ్బంది, ప్రతినిధులు సైదులు గౌడ్ ను అభినందించారు.

## పరమశివుని సన్నిధిలో నాట్య నివేదనలరించిన చిన్నారుల నాట్య ప్రదర్శన

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 27

పరమశివుని సన్నిధిలో నాట్య నివేదన చేసిన చిన్నారులు. నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చెర్వుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహింపబడుతున్నాయి. సోమవారం తెల్లవారుజామున కన్నుల పండుగగా స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంకాలం స్వామి వారి సన్నిధిలో నాట్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. నల్లగొండ పట్టణానికి చెందిన సర్వసిద్ధి నాట్య కళాశాల వారి ఆధ్వర్యంలో నాట్య నివేదన చేశారు. నాట్య ఆచార్యులు కళ్యాణి శేఖర్ తన నాట్య కళాశాల విద్యార్థినులతో నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయగా వాటిని చూస్తూ భక్తులు తన్మాయత్మంతో పులకించిపోయారు. చిన్నారులు శివతాండవ స్తోత్రం, శివ స్తుతి, శివ శివ శంకర, శ్రీమన్నారాయణ, పుష్పాంజలి, జయ జనార్ధన కృష్ణ, వంటి భక్తిపారవశ్యపు పాటలపై అమోఘమైన తమ నృత్య ప్రదర్శనను స్వామివారికి సమర్పించారు. చిన్నారులు నెలీషా రెడ్డి, మహిమాన్విత, సహస్ర, ప్రజ్ఞ, సహస్ర వర్షిని,మనస్వి, వర్షిక, అద్విత, ఆరాధ్య, గుణ శ్రీ, లక్ష్మీ ప్రసన్న, అరుణ్, అనుజ్ఞశ్రీ, షైనీ,మాన్విత, మోక్షిత, సాహిత్య, సాంప్రదాయ నాట్య కళా దుస్తులతో, అందమైన అభినయంతో భక్తులను రంజింపజేశారు.వారి నృత్య ప్రదర్శనను తిలకించిన తరువాత ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మోహన్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ,అర్చక బృందం, చిన్నారులను ఘనంగా సన్మానించి అభినందించారు. స్వామివారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేసి వేదాశీస్సులు అందజేశారు.

## ఆరుగురు గంజాయి విక్రేతల అరెస్టు

### 6 కేజీల గంజాయి,5 సెల్ ఫోన్‌లు, 5 వేలు, బైక్ సీజ్

**హుజూర్ నగర్ క్రైమ్, జనవరి 27, ప్రభాతవార్త:** నిషేదిత గంజాయి రవాణా చేస్తూ విక్రయిస్తున్న వ్యక్తులను పట్టుకున్నట్లు సిఐ చరమందరాజు తెలిపారు .మంగళవారం పట్టణంలోని సర్కిల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. హుజూర్ నగర్ పట్టణంలో ని రామస్వామి గుట్ట సమీపంలో ని నిర్జన ప్రదేశంలో కొందరు వ్యక్తులు అనుమానస్పందంగా ఉన్నట్లు ఎస్ఐ బండి మోహన్ బాబు కు విశ్వసనీయమైన సమాచారం అందటంతో తన సిబ్బందితో అక్కడకి చేరుకుని మాటు వేసి ఉన్నారు . ఇంతలో మరో ఇద్దరు వ్యక్తులు బైక్ పై వచ్చి వారితో కలిశారు. దీంతో ఎస్ ఐ అరుగురుని అదుపులోకి తీసుకున్నట్లు సి ఐ చెప్పారు. అక్కడినుంచి వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా పట్టణానికి చెందిన వీరమల్ల ఉపేందర్, కాస జయంత్ అలియాస్ కెన్ని, సాముల ప్రతాప్ రెడ్డి, చిల్ల వికాస్ , సయ్యద్ రహమద్ బాబా, జడలింగస్వామి అలియాస్ దగడ్ సాయి లు తాము గంజాయి తెప్పించి విక్రయిస్తున్నట్లు నేరం అంగీకరించారని సి ఐ తెలిపారు. గతంలో గంజాయి విక్రయిస్తూ పలుమార్లు అరెస్టు అయిన కొందరు ప్రస్తుతం హైదరాబాదులో నివసిస్తున్నారు. సంక్రాంతి పండగ సంధర్భంగా అందరూ గంజాయి సేవించాలని నిర్ణయించుకొని గంజాయి కొనుగోలు



చేయటానికి వీరమల్ల ఉపేందర్ హైదరాబాద్ లో తన బైక్ ని రూ 20 వేలకు అమ్మి ఆ డబ్బులతో ఒడిషా రాష్ట్రం సరిహద్దులల్లోని మద్దిపాక అనే గ్రామంలో గంజాయిని కొనుగోలు చేసి హుజూర్ నగర్ తీసుకువచ్చినట్లు చెప్పారు. నిందితులనుంచి 6 కేజీల గంజాయితో పాటు , 5 సెల్ ఫోన్ లు , ఒక బైక్ ,రూ 5 వేలు నగదు ను స్వాదీనంచేసుకుని అరుగురిని రిమాండు కు తరలించినట్లు సి ఐ తెలిపారు . పట్టణంలోని యువత గంజాయి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని అలవాటు ఉన్న వారు అడిక్షన్ సెంటర్ ల లో కౌన్సిలింగ్ తీసుకోవాలని సి ఐ సూచించారు. నిషేదిత మత్తు పదార్థాలు విక్రయించినా రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకొనున్నట్లు సి ఐ చరమంద రాజు హెచ్చరించారు . ఈ సమావేశంలో గరిడేపల్లి ఎస్ ఐ నరేష్ , ఏ ఎస్ ఐ బలరామిరెడ్డి ,నాగరాజు ,సిబ్బంది పాల్గొన్నారు .

## మత్తు పదార్థాల జోలికి వెళితే భవిష్యత్తు అంధకారం

### గుండ్రాంపల్లికి చేరుకున్న నిషా ముక్త్ భారత్ అఖిల భారత పాదయాత్ర

### మత్తుపదార్థాల నిర్మూలనకై విద్యార్థులకు అవగాహన సదస్సు



**చిట్యాల రూరల్, జనవరి 27, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని గంజాయి, హెరాయిన్ వంటి మత్తు పదార్థాల జోలికి వెళితే భవిష్యత్తు అంధకారం అవుతుందని గ్రామసర్పంచ్ బత్తుల లక్ష్మిప్రసన్న నర్సింహా గౌడ్ అన్నారు. గ్రామాల్లోని విద్యార్థులు, యువతకు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ, వాటి నిర్మూలననే ధ్యేయంగా హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన నషా ముక్త్ భారత్ మూవెంట్ అఖిల భారత పాదయాత్ర మంగళవారం చిట్యాల మండలం లోని గుండ్రాంపల్లి గ్రామానికి చేరుకుంది. ఈమేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ రమాదేవి అధ్యక్షతన హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ సభ్యుడు బొల్లోజు శ్యాంకుమార్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు. విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యం పెట్టుకుని చదవాలని, ఆ లక్ష్యం పెద్దగా ఉండాలని చెప్పారు. చదువుతోనే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం శ్యాంకుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని, సమాజం, దేశ అభివృద్ధి తీవ్రంగా దెబ్బతింటుందని వివరించారు. విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారించి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ అబ్యూస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ పాదయాత్రకు విపంచి ఫౌండేషన్ వ్యవ స్థాపకుడు, గ్రంథాలయం అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ సహకారం అంది స్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర విజయవంతం కావాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ పట్టణ సమగ్రాభివృద్ధే లక్ష్యం

### సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్



**కట్టంగూర్, జనవరి 27, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యమని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం రాత్రి గ్రామ పంచాయతీ పరిధిలోని అంబటి వాగులో దోమల నివారణకు పిచికారి చేశారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, వార్డు సభ్యులు పులకరం శ్రీను, ఏనుగు సైదులు, కానుగు శ్రీను, ఏకుల సుజాత సైదులు, యర్కల శశిధర్ గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది చిత్తలూరి జానకి రాములు, యర్కల సత్తయ్య, కాపుగంటి శ్రీనివాస్, కానుగు వెంకన్న, నర్సింగ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.20 ప్రీమియంతో.. రూ.2లక్షల ప్రమాదం భీమా

**చిట్యాల రూరల్, జనవరి 27, ప్రభాతవార్త :** ప్రమాదం కారణంగా మరణం లేదా అంగవైకల్యం సంభవించిన సందర్భాల్లో బాధిత కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన(పీఎంఎస్‌బీవై) ప్రవేశపెట్టింది. పేద, మధ్యతర గతి వర్గాలకు, ముఖ్యంగా అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులకు ఈ పథకం ఎంతో అండగా నిలుస్తోంది.

### నిబంధనలు ఇవే...

- ఏడాది కాలపరిమితి కలిగిన పీఎంఎస్‌బీవైలో చేరడానికి 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు వారు అర్హులు, బ్యాంకు లేదా తపాలా కార్యాలయంలో పొదుపు ఖాతా కలిగి ఉండాలి.
- సంవత్సరానికి రూ. 20 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. జూన్ 1 నుంచి మే 31 వరకు బీమా కవరేజీ వర్తిస్తుంది.
- ఖాతా నుంచి ఆటో డెబిట్ విధానాన్ని యాక్టివేట్ చేసుకుంటే ప్రతి ఏడాది మే నెలాఖరులో నేరుగా చెల్లింపులు జరుగుతాయి. ఒక వ్యక్తి ఎన్ని ఖాతాలు కలిగి ఉన్నా ఒక్కదాంతోనే పథకంలో చేరడానికి అర్హులు.
- పథకంలో చేరిన వ్యక్తి మృతి చెందినా.. వైకల్యం పొందినా సంబంధిత ధ్రువీకరణ పత్రాలను బ్యాంకు అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. మరణానికి, పూర్తి వైకల్యానికి రూ.2లక్షలు, పాక్షిక వైకల్యానికి రూ. లక్ష చొప్పున పరిహారం నామినీకి చెల్లిస్తారు.
- అనారోగ్యం, సహజ మరణాలకు పీఎంఎస్‌బీవై వర్తించదు. వెయిటింగ్ పీరియడ్ అంటూ లేకపోవడంతో.. పథకంలో చేరిన వెంటనే కవరేజీ వర్తిస్తుంది.

# ముగిసిన పాతగుట్ట అధ్యయనోత్సవాలు

యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త,:






యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధీనం లోని పాతగుట్ట దేవస్థానంలో గత నాలుగు రోజులుగా జరు గుతున్న అధ్యయనో త్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను, రామానుజల ఆల్వార్ల విగ్ర హాన్ని ఉదయం పంచామృ తాలతో అభిషేకించి పట్టు వస్త్రాలను ధరింపజేసి ప్రత్యేకంగా అలంకరింప జేశారు అనంతరం రామాను జహాలు వార్ల విగ్రహాన్ని ప్రత్యేక సేవలు అదృష్టపంజేసి ఆలయ తిరుమల వీధుల్లో మంగళ వాయిద్యాలతో భాజా భజంద్రీయలతో ఊరేగింపు చేశారు ఈ ఊరేగింపులో రుత్వికులు, వేద పండితులు వేద పారాయణం పటించా రు. అనంతరం ఆల్వార్ల విగ్రహానికి స్నాపన తిరుమం జనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్ర మంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూర్ వెంకటాచార్యులు ఆలయ అధికారులు సురేందర్ రెడ్డి బ్రహ్మోత్స వ ప్రత్యేక అధికారి వినోద్ రెడ్డి, శ్రీనాథ చార్యులు మాధవా చార్యులు భరత్ కుమార్ ఆచార్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రులతో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కీలక చర్చలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని, అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖల ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పరిస్థితి, గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణ పురోగతి, గంధమల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు సహా పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలో ఉన్న సాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రులను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కోరారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రులు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# బెల్ట్ దందాపై నోరు మెదపని ఎక్సైజ్ అధికారులు

**ఎక్సైజ్ అధికారులు అండతోస్పెషల్ కౌంటర్ల ద్వారా బెల్టు షాపులకు జోరుగా మద్యం అమ్మకాలుఅడ్డుఅదుపు లేదన్నట్లుగా వ్యవహరిస్తున్న వైన్స్ సిండికేట్ యజమానులు**

**అడ్డగూడూరు, జనవరి 28 ప్రభాత వార్త:**

వైన్స్ సిండికేట్ దందా రోజురోజుకు తమ అక్రమ మద్యం దందాను జోరుగా సాగిస్తున్నారు..బెల్ట్ షాపులకు వైన్స్ యజమానులు ఇష్టారాజ్యంగా ఒక్కో క్వార్టర్ పై 20 నుండి 30 రూపాయల వరకు ఫుల్ బాటిల్ పై 100 నుండి 120 వరకు బెల్ట్ షాపుల షాపుల వద్ద వసూల్ చేసి తమకు అడ్డు అదుపు లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. స్పెషల్ కౌంటర్ తెరిచి అమ్మకాలు చేసిన తమను ఎవ్వరేం చేయలేరు అనే ధోరణిలో దున్నపోతుపై వాన పడ్డ చందంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. వైన్స్ యజమానులు సిండికేట్ గా ఏర్పడి బెల్టుషాపులకు అడ్డగోలు ధరలకు అమ్ముతున్నా కనీసం ఎక్సైజ్ అధికాలు అటు వైపు కన్నెత్తి చూడటం లేదంటే దందాలో అధికాలకు కూడా వాటాలు ఉన్నాయా అనే అనుమానాలకు తావిస్తోంది.. యాదాద్రి జిల్లాలో ఎక్కడ లేని సిండికేట్ దందాను మారుమూల అడ్డగూడూర్ మండలంలో తెర తీస్తే అడిగే వారే లేరనే కోణంలో వైన్స్ యజమానుల తీరు ఉన్నట్లు తెలుస్తోంది.. బెల్ట్ దందాకు తెర పడేనా?మారుమూల అడ్డగూడూర్ మండలంలో సాగుతున్న బెల్ట్ దందా, వైన్స్ యజమానుల సిండికేట్ దందాకు తెర పడేనా అనే కోణంలో ప్రజలు చర్చించుకుంటున్నారు.. పరోక్షంగా కోట్లాది రూపాయలు ప్రజల నుండి కొల్లగొడుతున్న బెల్ట్ దందాను నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు...

## ప్రతి గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ రద్దు-

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

:రాష్ట్ర ఎన్నికల సంఘం సాధారణ మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో ఆదర్శ ప్రవర్తనా నియమావళి (కోడ్) అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్, ఉద్యోగవాణి కార్యక్రమాలు నిర్వహించబడవని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలు గమనించాలని, వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించేందుకు కలెక్టరేట్‌కు రావొద్దని జిల్లా కలెక్టర్ సూచించారు.

## పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అప్పగిస్తాం

**భువనగిరి రూరల్ జనవరి 27 ప్రభాతవార్త:**

భువనగిరి పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను పూర్తిచేసి రెండు నెలల్లో లబ్ధిదారులకు అందజేస్తామని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ భాస్కరరావు, ఆర్డిఓ కృష్ణారెడ్డి, అధికారులతో కలిసి డబుల్ బెడ్ రూమ్ ల పనులను పరిశీలించారు. రెండు నెలల్లో పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులతో సమావేశమై అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూములు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు,మాజీ కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పోచంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భూదాన్ పోచంపల్లి,జనవరి27, ప్రభాతవార్త



:మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగడం ఖాయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు, మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే మున్సిపల్ ఎన్నికలలో భువనగిరి, పోచంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగిరేవేయాలని ప్రతి ఒక్క కార్యకర్త సైనికులలో పనిచేసి 13 వార్డులకు గాను 13 వార్డులలో విజయకేతనం ఎగిరేయాలన్నారు, అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్ పంపిణీ, భూభారతితో ప్రజల కష్టాలను కాంగ్రెస్ పార్టీ తీర్చిందని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తడక వెంకటేశ్వర్లు,తడక బ్యాంకు చైర్మన్ తాడక రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్,సామ మధుసూదన్ రెడ్డి, గునిగంటి రమేష్ గౌడ్, బాత్క శంకర్, గంజి గణేష్,కొండ శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలునిర్వహించాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా, శాంతియుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరగనున్న ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన క్షణం నుంచే ఆదర్శ ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమలులోకి వస్తుందన్నారు. ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పోలింగ్ బూతుల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ ప్రక్రియల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో వెబ్‌కాస్టింగ్ నిర్వహణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన విధంగా మున్సిపల్ ఎన్నికల్ని కూడా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని, విధుల్లో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్పీ అక్షాంశ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా ఎన్నికలను నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ సేఫ్టీ అధికారి తనిఖీని అడ్డుకున్న కిరాణా షాపు యజమాని

**వలిగొండ జనవరి 27 ప్రభాతవార్త**

: కిరాణం షాపులో నిల్వ చేసిన ఆహార పదార్థాల పరిశీలనకు వచ్చిన ఫుడ్ సేఫ్టీ అధికారిని కిరాణం షాపు యజమాని కుటుంబ అడ్డుకొని విధులకు ఆటంకం కల్గించడంతోపాటు మొబైల్ ఫోన్ లాక్కొని ధ్వంసం చేసే ప్రయత్నం చేసిన ఘటన మండల కేంద్రంలోని మణికంఠ కిరాణం షాపులో మంగళవారం చోటు చేసుకుంది. విధులకు ఆటంకం కల్గించిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా పై అధికారుల సూచన మేరకు పోలీసుల సహకారంతో షాపులో తనిఖీలు నిర్వహించానని, లేబుల్లులేకుండా ప్యాక్ చేసిన ఆహార పదార్థాలు, ఎక్స్పైయిర్ డేట్ లేకుండా ప్యాక్ చేసిన ఆహార పదార్థాలతోపాటు ఆహార పదార్థాల్లో అధిక మొత్తంలో రంగులు, రసాయనాలు వాడినట్లుగా గుర్తించి శాంపిళ్లను సేకరించామని, సేకరించిన శాంపిళ్లకు పంచనామా నిర్వహించి ల్యాబ్ పరీక్షలకు పంపిస్తామని, ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగా కిరాణం షాపుపై చర్యలు తీసుకుంటామని, తనిఖీని అడ్డుకొని విధులకు ఆటంకం కల్గించి, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. గతంలో ఇదే కిరాణం షాపు యజమానితోపాటు కుటుంబ సభ్యులు ఫుడ్ సేఫ్టీ అధికారులపై దాడి చేసిన ఘటనలో కేసు విచారణలో ఉందని, దాడి ఘటనపై ఫుడ్ సేఫ్టీ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కిరాణంలోని సీసీ టీవీ ఫుటేజ్ వివరాలు, హార్డిస్కు, స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.

# బీసీనేత మల్లయ్య యాదవ్ జోలికివస్తే ఊరుకునేది లేదు

**మునగాల,జనవరి 27, ప్రభాతవార్త**

:కోదాడనియోజకవర్గం లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అగ్రకు లఅహంకారంతో అధికార పార్టీ ఎమ్మెల్యే సూచనలతో కోదాడ నియోజకవర్గబీసీనేత ,మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దిష్టిబొమ్మను తగలబెడుతూ రాక్షసానందం పొందుతు న్నారని బిసి యువజన సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోదాడ కు చెందిన కర్ల రాజేష్ ను అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టి తన మరణానికి కారణమైన చిలుకూరు ఎస్సై ని మరియు ఇతర పోలీసు అధికారులను



తక్షణమే సస్పెండ్ చేయాలని రాజేష్ కుటుంబానికి న్యాయం చేసి, రాజేష్ మరణం వెనుక ఉన్న వారిని చట్టపరంగా శిక్షించాలని దాని వెనుక సూత్రధారులను చట్టం ముందు నిలబెట్టాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ న్యాయపోరాటానికి దిగి నిరసన కార్యక్రమం చేపట్టితే దానికి సమాధానం చెప్పలేని వ ం ం త్రి ఉ త్త్ వ్ ం దంపతులు కొంతమంది దళిత బిసి వ్యతిరేకులతోని దిష్టి బొమ్మలు తగలపెట్టటం వారి దళిత బహుజన వ్యతిరేక విధానానికి నిదర్శనంఅన్నారు. బీసీ దళిత గిరిజనుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు అడ్డగోలుగా బీసీ నాయకులపై రాజకీయ కుట్ర కోణంతో వ్యక్తిత్వ అననానికి దిగితే ఊరుకునేది లేదన్నారు. ఈకార్యక్రమం లో బీసీ యువజన సంఘం నాయకులు అజయ్ కుమార్, నరేష్, అ ఖిల్, గోపి, సైదులు, అబ్దుల్లా, పాల్గొన్నారు.

# పెద్దపులి సంచారంతో భయాందోళనలకు గురవుతున్నప్రజలు.

## ట్రాప్ కెమెరాకు చిక్కిన పెద్దపులి ఆనవాళ్లను పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు.

**ుతుర్కపల్లి, జనవరి 27 (ప్రభాతవార్త):**

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో పెద్దపులి సంచారం రైతులు, గ్రామ ప్రజల్లో తీవ్ర భయాందోళనలను సృష్టిస్తోంది. ట్రాప్ కెమెరాకు చిక్కిన పెద్దపులి సుమారు పై 300 కేజీల బరువు ఉంటుందని అటవీ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పెద్దపులిని గుర్తించి పట్టుకునేందుకు కాన్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి వచ్చిన ఎనిమల్ ట్రాకర్స్ ప్రత్యేక బృందం రంగంలోకి దిగింది. దత్తాయపల్లి గ్రామానికి చెందిన రైతు గౌటే శ్రీశైలంకు చెందిన రెండు ఆవులను పెద్దపులి చంపి తిన్న ఆనవాళ్లను అటవీ శాఖ అధికారులు గుర్తించారు. గత వారం రోజులుగా గ్రామ పరిసర అటవీ ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తుండటంతో రైతులు రాత్రివేళల్లో బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారు. వ్యవసాయ బావుల వద్దకు వెళ్లడమే కాదు, పశువులను మేతకు తీసుకెళ్లడానికీ తీవ్ర భయానికి



గురవుతున్నారు. రైతు శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం.. తన వద్ద 8 ఆవులు, 9 లేగ దూడలు ఉండగా, సోమవారం సాయంత్రం మేత కోసం వ్యవసాయ బావి సమీపంలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లిన సమయంలో పెద్దపులి దాడి చేసి ఒక లేగ దూడను అక్కడికక్కడే చంపింది. మిగతా పశువులు భయంతో చెదరిపోగా, మరో రెండు ఆవులు కనిపించకుండా పోయాయి. మంగళవారం అటవీ శాఖ అధికారులు పరిశీలించగా, తప్పిపోయిన రెండు ఆవులను కూడా పెద్దపులి చంపినట్లు నిర్ధారించారు. ఈ ఘటనతో వెంకటాపురం, కోనాపురం, దత్తాయపల్లి, ఇబ్రహీంపురం, గంధమల్ల, తిరుమలాపురం, వాసాలమర్రి, కొండాపురం తదితర గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మూగజీవులను కోల్పోయిన రైతు కుటుంబాలు రోదిస్తున్నాయి. ప్రభుత్వం తక్షణమే తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ప్రత్యేక బృందం ఏర్పాటు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్.. పెద్దపులిని పట్టుకునేందుకు ప్రత్యేక టీమును ఏర్పాటు చేశామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్ తెలిపారు. రాజాపేట, తుర్కపల్లి, యాదగిరిగుట్ట, భువనగిరి మండలాల పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న పెద్దపులిని పట్టుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలు రాత్రి వేళల్లో వంటరిగా బయటకు వెళ్లవద్దని, పశువులను ఇంటి వద్దే కట్టేసుకోవాలని, ఏదైనా సమాచారం ఉంటే వెంటనే ఫారెస్ట్ లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని సూచించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు...దత్తాయపల్లి గ్రామంలోని సంఘటన స్థలాన్ని భువనగిరి సిఎఫ్ఓ రాంబాబు, డీఎఫ్ఓ సురేందర్ రెడ్డి, మండల తహసిల్దార్ జలజ కుమారి, గ్రామ సర్పంచ్ జేరిపోతుల కర్ణాకర్ పరిశీలించారు. పెద్దపులిని పట్టుకునే ప్రయత్నాలు ముమ్మరంగాకొనసాగుతున్నాయని, ప్రజలు అటవీ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు.

# ఉత్తమ సేవలకు సన్మానం.....

**చింతపల్లి,జనవరి27,ప్రభాతవార్త:**

చింతపల్లి మండల పరిధిలోని గడ్డిగౌరారం గ్రామానికి చెందిన చెట్టిమల్ల ప్రశాంత్‌ను ఆ గ్రామ సర్పంచ్ ఊజ్జిని హేమలత నరేందర్‌రావు మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తూ, ఉత్తమ సేవల ప్రశంశ పత్రాన్ని అందుకోవడం అనందనీయమన్నారు. ఈ యొక్క అవార్డు మరింత బాధ్యత పెంచిందని ఆపరేటర్ ప్రశాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాగమల్ల కవిత యాదగిరి, కంబాలపల్లి ప్రభాకర్, ప్రకాష్, నాగరాజు, మురళి, వంశీ, శివ, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మకు బోనాల సమర్పణతో ఆరంభమైన సమ్మక్క సారలమ్మ జాతర...

**రాజాపేట జనవరి 27 ప్రభాతవార్త**

సమ్మక్క సారలమ్మ జాతర మంగళవారం రాత్రి ఎల్లమ్మ తల్లికి బోనాల సమర్పణ తో ప్రారంభమైంది. మండలంలోని చిన్న మేడారం, చల్లూరు, లక్ష్మక్క పల్లి గ్రామాలలో మంగళవారం రాత్రి మహిళలు బోనాలు ఎల్లమ్మ తల్లికి ఊరేగింపుగా వెళ్లి సమర్పించారు. చిన్న మేడారం గ్రామంలో రెండు గ్రామాల సర్పంచులు చింతల సంపత్, బొడ్డు భాస్కర్, జాతర కమిటీ సభ్యులు, చల్లూరు లో సర్పంచి భీమగాని రూప బాల నరసయ్య, ఉప సర్పంచ్ బొంత సుధాకర్ నిర్వాహకులు వార్డు సభ్యులు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం



**తుర్కపల్లి, జనవరి 27 ప్రభాత వార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం వేళలో స్పెషల్ క్లాసులను నిర్వహిస్తున్న సందర్భంగా గ్రామానికి చెందిన మూడో వార్డు సభ్యుడు సోమల కర్ణాకర్ విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నడుస్తున్న సందర్భంగా సాయంకాలం ఆకలి ఉండకూడదు అనే ఉద్దేశంతో ఆలోచించి ప్రతిరోజు స్నాక్స్ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు లోబడకుండా చదువుపైనే దృష్టి సారించాలని అన్నారు మంచిగా చదివి పాఠశాల నుండి మండల్ లో మొదటి స్థానం రావాలని అన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసచారి, ఉపాధ్యాయులు ఐదో వార్డు సభ్యుడు కోట భాగ్యలక్ష్మి విజయ్, మండల నాయకులు గుండెబోయిన రాజు ఎస్కే సాదుల్లా సాయి కృష్ణ ,కోట పవన్, విద్యార్థులు పాల్గొన్నారు

# కోతుల సమస్య పరిష్కారం

**తుర్కపల్లి, జనవరి 27 ప్రభాత వా ర్త**



తుర్కపల్లి మండల కేంద్రంలో ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి సహకారంతో కోతుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట సురేష్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఇప్పటివరకు 210 కోతులను పట్టించడం జరిగిందని అట్టి కోతులను ఉమ్మడి మెదక్ జిల్లా నరసాపూర్ అడవుల్లో వదిలిపెట్టినట్టు తెలిపారు. మండల కేంద్రంలో ప్రతి చోట్ల బోన్లను బిగించి కోతులను అరికట్టాలని ఉద్దేశంతో ఆర్.టి.ఐ కమీషనర్ సహాయ సహకారాలతో ఇట్టి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందుకు గ్రామ ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బొల్లారం జగదీష్ ,రొయ్యల విజయ్, ఆకుల అమరేందర్, ఆకుల దేవయ్య, బొల్లారం కిరణ్ సోమల రామ్ తదితరులు పాల్గొన్నారు

# పాలవరంలో దోమల మందు పిచికారి

**అనంతగిరి జనవరి 27 ప్రభాత వార్త:**



గ్రామాల్లో దోమల నివారణకు మండల పరిధిలోని పాలవరం గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో బ ా ు ం ు ా మంగళవారం ప్రధాన వీధులు, డ్రైనేజీలు, మురుగునీరు నిల్వ ఉండే ప్రదేశాలలో దోమల మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ సీజన్ వారి అంటువ్యాధుల నివారణకు ఈ స్ప్రేయింగ్ దోహదపడతుందన్నారు. గ్రామ పంచాయతీలో ముమ్మర పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని, పరిసరాలను మాతో పాటు, గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుద్ధం వైపు అడుగులు వేస్తున్నామన్నారు. రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండేలా ప్రజలందరూ సహకరించి పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. వర్షాకాలం రీత్యా పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ అంజయ్య, వార్డు మెంబెర్స్ మట్టపల్లి లావణ్య, రామకృష్ణ, ఉపేందర్, అంజమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు మట్టపల్లి రామకోటయ్య, సోషల్ మీడియా మట్టపల్లి నరేష్, శ్రీనివాస్ గౌడ్, ఉపేందర్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.